ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No.:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -260 | పేజీలు - 12 వెల - 03/- | శనివారం 03 జనవరి 2026




## ఇక గిగ్ వర్కర్లకూ ఉద్యోగ భద్రత

**దేశంలో కొత్త కార్మిక చట్టాలు...**

**కొత్త కార్మిక చట్టాలపై ముసాయిదా నిబంధనలు విడుదల చేసిన కేంద్రం**

**గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు తొలిసారిగా సామాజిక భద్రత కల్పన**

**ప్రయోజనాల కోసం కనీస పని దినాల అర్హత నిబంధనలు వెల్లడి**

దేశంలోని కార్మిక రంగంలో కీలక సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నాలుగు కొత్త కార్మిక చట్టాలకు (లేబర్ కోడ్స్) సంబంధించిన ముసాయిదా నిబంధనలను కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ కొత్త విధానం ద్వారా తొలిసారిగా గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లను మిగతా 2లో...

# రైతుల భూ హక్కులను కాపాడుతాం

## ఏపీలో ప్రారంభమైన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**నేతల చిత్రాలు లేకుండా రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో ముద్రణ**

**రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షల పుస్తకాల పంపిణీ**


**జనవరి 9 వరకు కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమం**

**ఒకరోజు పంపిణీలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాలు**

**22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీ మొదలు**

**పంపిణీపై మంత్రులతో బాబు టెలికాన్ఫరెన్స్**



అమరావతి, **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో...

# నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



## సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం

- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

న్యూఢిల్లీ,**జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. మిగతా 2లో...



## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

అమరావతి **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, మిగతా 2లో...

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

**ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ**

**సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు**

**కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్**



అమరావతి **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీమిగతా 2లో...

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

### బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్



అమరావతి **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. మిగతా 2లో...

## అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

### నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

**బిఎసి నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణ**

**మీడియాతో హరీష్ రావు వెల్లడి**



**హైదరాబాద్,జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. మిగతా 2లో...

## ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

అమరావతి **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారుమిగతా 2లో...




## ఇరాన్ ఆర్థిక సంక్షోభం...

**ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం**

**శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్**

**వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక**

**ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు**



# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

## అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ

**గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం**

**మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి**

**నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం**

**మూసీ పొడువునా ఎలిటెడ్ కారడార్ల నిర్మాణం**

**అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు**

**డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ**

**కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**



**హైదరాబాద్,జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. మిగతా 2లో...

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్ల మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

పథకంపై కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు.షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు."గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

# నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు ఛైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

# ఇక గిగ్ వర్కర్లకూ ఉద్యోగ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

(ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవర్లు వంటివారు) కూడా సామాజిక భద్రత పరిధిలోకి తీసుకువస్తున్నారు. వారికి కనీస వేతనం, ఆరోగ్యం, వృత్తి భద్రత వంటి ప్రయోజనాలు అందనున్నాయి. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త చట్టాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ముసాయిదా నిబంధనల ప్రకారం.. ఈ ప్రయోజనాలు పొందాలంటే గిగ్ వర్కర్లు కొన్ని షరతులను పాటించాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకే సంస్థ (అగ్రిగేటర్)తో కనీసం 90 రోజులు పనిచేసిన వారు సామాజిక భద్రత పథకాలకు అర్హులవుతారు. ఒకటి కంటే ఎక్కువ సంస్థలతో పనిచేసే వారికి ఈ పరిమితిని 120 రోజులుగా నిర్ణయించారు. ఒకే రోజులో ఒక వర్కర్ వేర్వేరు సంస్థల కోసం పనిచేస్తే, ఆ పనిదినాలను వేర్వేరుగా లెక్కిస్తారు. ఉదాహరణకు ఒకే రోజు ముగ్గురు అగ్రిగేటర్లతో పనిచేస్తే, దానిని మూడు పని దినాలుగా పరిగణిస్తారు.ఈ కొత్త చట్టాల ద్వారా మరికొన్ని ముఖ్యమైన మార్పులు కూడా రానున్నాయి. ఇకపై అన్ని రంగాల ఉద్యోగులకు యాజమాన్యాలు తప్పనిసరిగా నియామక పత్రాలు (అపాయింట్‌మెంట్ లెటర్లు) ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఉద్యోగ భద్రత, పారదర్శకత పెరుగుతాయి. అలాగే ఇప్పటివరకు కొన్ని నిర్దిష్ట పరిశ్రమలకే పరిమితమైన కనీస వేతనం, ఇకపై అన్ని రంగాల కార్మికులకు చట్టబద్ధంగా వర్తిస్తుంది.అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు కోరుతూ గిగ్ వర్కర్లు సమ్మెకు దిగడానికి ఒక రోజు ముందు, అంటే 2025 డిసెంబర్ 30న ఈ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల కావడం గమనార్హం. ప్రస్తుతం ఈ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాల నుంచి కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలను స్వీకరిస్తోంది.

# అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సంధించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్న సాగర్ నుంచే నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వేస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# రైతుల భూ హక్కులను కాపాడుతాం

పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

-------

## ఇరాన్ ఆర్థిక సంక్షోభం...

### ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు.శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు.దేశంలో ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

## ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

. (మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తిచారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ పక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్‌కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు. అందరూ డీలరు, గ్రామ,వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకో వాలని సూచించారు. గడువులోగా ఈ పక్రియ పూర్తి చేసుకోకపోతే కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని ప్రభుత్వం ఆదేశించింది. అయినా వీరంతా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతినెలా రూ.కోట్ల విలువైన బియ్యాన్ని అక్రమార్కులు భోంచేస్తున్నారు. అలాగే వరుసగా ఆరు నెలలు రేషన్ తీసుకోక పోయినా కార్డు రద్దుకు మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ప్రతినెలా 10 శాతం కార్డుదారులు సరకులు తీసుకోవడం లేదు. వీటిని ప్రభుత్వ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. దీంతోనిజమైన లబ్దిదారులు ఉంటే.. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకునేలా అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ

విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

------

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం 03 జనవరి 2026

## భూ హక్కుల భద్రత కొత్త పుస్తకాలు కీలకం



**మహానంది, జనవరి2,( రిపబ్లిక్ న్యూస్)** భూ హక్కుల భద్రతకు కొత్త పట్టాదారు పుస్తకాలు ఎంతో కీలకమని మహానంది డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం మేజర్ గ్రామ పంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్త పాసు పుస్తకాలు తీసుకునే రైతులు పాతవి వెనక్కి ఇచ్చి ఇవి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కన్వీనర్ కంచర్ల శివ శంకర్ చౌదరి, నాగేశ్వరరావు,భాష్యం రాముడు గౌడ్, వీఆర్వో వెంకట లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చేయడంపై పోలీసులకు ఫిర్యాదు




**గుత్తి జనవరి 02 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని డిసెంబర్ 31 వ తారీకు అర్ధరాత్రి గుత్తి ఆర్ ఎస్ పాత కోపరేటివ్ బ్యాంకు వద్ద వైయస్ఆర్సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తో శుక్రవారం వైసీపీ పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కన్వీనర్ హుసేన్ పీరా ఆధ్వర్యంలో గుత్తి పోలీస్ స్టేషన్ నందు అర్జీ ఇచ్చి పిర్యాదు చేయడమైనది. 31 వ తేదీన గుత్తి ఆర్ యస్ ఏడవ వార్డులో ఫ్లెక్సీ ను మరియు బసనేపల్లి గ్రామంలో వైయస్ఆర్సీపీ జండా కట్టను ధ్వంసం చేసి రెండు ఘటనలపై పోలీసు వారు ఎంక్వయిరీ చేసి బాధ్యతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రటరీ సివి రంగారెడ్డి, జిల్లా నాయకులు రంగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివ,వరదరాజులు,నరేష్, రామంజి,మున్సిపల్ వింగ్ టౌన్ ప్రెసిడెంట్ షఫీ,నాయకులు మల్లికార్జున,అబ్దుల్ రౌఫ్,తపెలా మురళి,బళ్లారి హరినాథ్ రెడ్డి, ఎల్ఐసి హరినాథ్ రెడ్డి,అరుణ్,భాస్కర్ బాబు,మురళి ఆచారి,బసినేపల్లి చంద్రశేఖర్ రెడ్డి,రామాంజనేయులు,పూల మస్తాన్,జయరాం,చిన్నబాబు రవితేజ,పూల మహమ్మద్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో కర్నూలుకు జాతీయ అగ్రస్థానం లక్ష్యం

### స్వచ్ఛ నగర సాధనకు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి -నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 2)** కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ కృషి చేస్తోందని కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం తన నివాస కార్యాలయంలో 'స్వచ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై పారిశుద్ధ్య విభాగ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర స్వచ్ఛతను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు, సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచే ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. వాల్ పెయింటింగ్స్, మైక్ అనౌన్స్మెంట్లు, వార్డుల మధ్య స్వచ్ఛత పోటీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వచ్ఛ నగర సాధన అనేది కేవలం నగరపాలక సంస్థ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు భాగస్వామిగా మారినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారితీస్తాయని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ కర్నూలును ఆదర్శ స్వచ్ఛ నగరంగా నిలబెట్టాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా. నాగప్రసాద్, డీఈఈ పవణ్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్లు నాగరాజు, మంజూర్ బాష, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమ్మతితోనే నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం

### గ్రౌండ్‌కు ఇబ్బంది లేకుండా మల్టీ యుటిలిటీ భవనం- ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నర్సమ్మ స్పష్టం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 2)** కర్నూలు మెడికల్ కాలేజీలో మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థుల సంఘం (అల్యూమినీ) ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన మల్టీ యుటిలిటీ సెంటర్ (నాలెడ్జ్ సెంటర్) భవన నిర్మాణం అందరి సమ్మతితోనే చేపడతామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నర్సమ్మ స్పష్టం చేశారు. శుక్రవారం ఆమెను కలిసిన ఏపీ జీడీడీఏ నాయకులు, విద్యార్థులతో మాట్లాడుతూ, గత నెల 26వ తేదీన మంత్రి ఆధ్వర్యంలో కాలేజీలో జరిగిన సమావేశంలో భవన నిర్మాణంపై ఏర్పడిన వివాదానికి పరిష్కారం లభించిందని తెలిపారు. గ్రౌండ్‌లో కాకుండా, గ్రౌండ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా మల్టీ యుటిలిటీ భవనాన్ని నిర్మించాలనే నిర్ణయాన్ని అందరి సమక్షంలోనే తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణం వల్ల కాలేజీ గ్రౌండ్‌కు, కుంకోసా భవనానికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్టీ యుటిలిటీ భవనం నిర్వహణ పూర్తి స్థాయిలో కాలేజీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై అనేకసార్లు చర్చలు జరిగాయని, గ్రౌండ్‌కు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేయాలనే అంశంపై మంత్రి సమక్షంలో అందరూ అంగీకరించారని తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని కారణాలతో సహా వ్రాతపూర్వకంగా ఇవ్వాలని ఆమె కోరారు. 26వ తేదీన నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి వ్రాతపూర్వక అభ్యంతరం అందలేదని, ఇప్పటికీ అలాంటి అభ్యంతరాలు అందలేదని తెలిపారు. వ్రాతపూర్వకంగా అందిన అభ్యంతరాలనే పై అధికారులకు తెలియజేయడానికి అవకాశం ఉంటుందని, కావున ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేయాలనుకుంటే కారణాలతో సహా వ్రాతపూర్వకంగా ఇవ్వాలని డా. చిట్టి నర్సమ్మ సూచించారు.

## బిజెపి మహిళా మోర్చా పట్టణం అధ్యక్షురాలుగా కందుల హేమలత నియమకం

### మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా షేక్ వలి నియమకం





**గుత్తి జనవరి 02 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు గుత్తి పట్టణం బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా కందుల హేమలత మరియు మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా షేక్ వలి నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బీజేపీ పట్టణఅధ్యక్షుడు బీసీ.వెంకప్ప ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తూ, ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కందుల హేమలత మాట్లాడుతూ.. బిజెపి పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరియుఅనంతరం పార్టీ నాయకులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బీసీ వెంకప్ప,మండల అధ్యక్షులు పి.చంద్రశేఖర్,కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శులు నూరుల్లా హుషన్ బాషా,సి.ప్రేమ్ కుమార్,జిల్లా మాజీ చేనేత సెల్ కన్వినర్ కె.మనోహర్,టౌన్ మైనార్టీ అధ్యక్షులు వలి,కరీం,హాజీ,జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేపల్లి లక్ష్మయ్య మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేత






**చిప్పగిరి, జనవరి, 2,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామంలో రైతులకు కొత్త పుస్తకాలు తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు, ఈ కార్యక్రమానికి కేడీసీసీ సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, సర్పంచ్ కొండ పురుషోత్తం పాల్గొన్నారు, తెలుగుదేశం మండల కన్వీనర్ కొండా పురుషోత్తం మాట్లాడుతూ ఈ పంపిణీ కార్యక్రమం ఆలూరు తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠ శివప్రసాద్ ఆదేశాలు మేరకే జరిగిందని, గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సొంత ఫోటోతో రైతులకు పాస్ పుస్తకాలు అందించారని, ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ ముద్రతో పాస్ పుస్తకాలు రైతులకు అందించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో, వీఆర్ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష వాటి ఫలితాలపై అవగాహన





**చిప్పగిరి, జనవరి, 2, (రిపబ్లిక్ న్యూస్)**

చిప్పగిరి మండలం లో నగరడోన ,రామదుర్గం, బెల్డోనా ,గ్రామాల నందు శుక్రవారం రైతు సేవ కేంద్రాల కార్యాలయంలో ఏడిఏ వేదమణి, అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో భూసార పరీక్ష వాటి ఫలితాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది, ఏడిఏ మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువగా వాడకుండా తగిన మోతాదులోనే వాడాలని, సేంద్రియ కార్బన్ శాతాన్ని పెంచుకోవడానికి మే నెలలో పెసర, మినుములు, వేసి పూత రావడానికి ముందు భూమిలో కలియ దున్నాలని, దానివల్ల నత్రజని పెరుగుతుందని, అదేవిధంగా నత్రజని భాస్వరం తక్కువగా ఉన్నాయని ఫాటాస్ భూమిలో తగిన మోతాదులో ఉన్నందువలన పోటాస్ ఎరువులు అధికంగా వాడకూడదని తెలిపారు, అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, గ్రామాల్లోని ఆర్ఎస్కె సిబ్బంది కార్యాలయ లో గాని, రైతులే స్వయంగా ఏపీ ఎఫ్ ఆర్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, కందులు కొనుగోలుకు రైతులు సీఎంఏ పిపి నందు వివరాలను సంబంధిత ఆర్ఎస్కె ల యందు నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె సిబ్బంది ,శ్రీనివాసులు, సాయి కృష్ణ, ప్రతాప్, గ్రామ సర్పంచులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఖాజీపురం లో కొత్త పాస్ పుస్తకాలు అందజేత



**చిప్పగిరి ,జనవరి ,2 ,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం ఖాజీపురం గ్రామంలో శుక్రవారం ఆర్ఐ సునీత ఆధ్వర్యంలో గ్రామ రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఖాజీపురం నారాయణస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాలు మేరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహేష్ స్వామి, విఆర్వో ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయ విస్తరణలో బయో రిసోర్స్ సెంటర్లు కీలకం

## తడకనపల్లెలో బయో రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత











**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 2)**
సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సహజ వ్యవసాయం జాతీయ మిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సహజ వ్యవసాయం జాతీయ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో సహజ వ్యవసాయ విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా జీవామృతం, ఘనజీవామృతం, దశపర్ణి కషాయం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి రైతులకు అందించనున్నట్లు చెప్పారు. సహజ వ్యవసాయ విధానాల వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతుందని చెప్పారు. సహజ వ్యవసాయ విధానాలను అనుసరించి స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి సాధించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ సహేరాబి, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్. జుబేదాబి తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన ఏరూరు జె.లక్ష్మీ ప్రసన్న



**చిప్పగిరి, జనవరి, 2,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం ఏరూరు తెలుగుదేశం పార్టీ నాయకురాలు జే.లక్ష్మీ ప్రసన్న, కేడీసీసీ బ్యాంక్ సిఓ జె.హరికృష్ణ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, జే.లక్ష్మీ ప్రసన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ కు బాధ్యతలు ఇచ్చి నప్పటి నుండి ఆలూరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని జె. లక్ష్మి ప్రసన్న కొనియాడారు.

# ఆర్ జి యం డైరెక్టర్ కు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డు.



**పాణ్యం జనవరి 01:**
నంద్యాల జిల్లా పాణ్యం సమీపంలోని లోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ డివి అశోక్ కుమార్ ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబరు 30వ తేదీన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఐసిటి (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ)అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆయనకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మన్ డాక్టర్ కే.మధుమూర్తి, కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సిఎస్ ఆర్కె ప్రసాద్, ఐసిటి సీఈవో వి.శ్రీకాంత్ చేతులమీదుగా ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును అందుకున్నారన్నారు. విద్య ఒక వృత్తిగా గాక సమాజ నిర్మాణానికి సాధనంగా కృషిచేసి నందుకు, విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడం, ఉపాధ్యాయుల్లో బాధ్యత భావాన్ని నాటడం, విద్యా సంస్థల ద్వారా సమాజానికి విలువలు అందించడం వంటి కార్యక్రమాలలో కృషి చేసినందుకుగాను అవార్డుకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ ను ఆర్జీఎం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు, ఎండి శివరాం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# బాధితులకు అండగా నిలిచిన డాక్టర్ ఆదిమూలపు సతీష్





**కోడుమూరు ప్రతినిధి, జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజు,కోడుమూరు నియోజవర్గంలోని గూడూరు మండలం పరిధిలోని వై. ఖానాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, బడే సాహెబ్, నడిపి రంగన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం వారిని తక్షణమే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ అత్యవసర చికిత్స అందిస్తున్నారు. బాధితుల పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆసుపత్రికి చేరుకుని, ముఖ్యంగా బడే సాహెబ్‌కు తక్షణ ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించడంతో, స్వయంగా దగ్గరుండి వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ విజయవంతంగా జరిగేలా సహకరించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకున్నారు. కర్నూలు మండలం ఆర్కే దుద్యాల గ్రామానికి చెందిన మార్తమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందింది. ఈ విషయంపై స్పందించిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ కర్నూలు ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించి, ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. బాధితురాలికి తగిన చికిత్స అందేలా తనవంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో ముందుండి స్పందిస్తూ సేవాభావంతో పనిచేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ని అభినందించారు. ఇలాంటి మానవీయ సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు

# రైతులకు పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ

## పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంట్ సభ్యులు అంబిక , జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు

## రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు -నియోజకవర్గానికి, జిల్లా అభివృద్ధికి కూలీగా పనిచేస్తా-రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్












**అనంతపురం ప్రతినిధి, జనవరి 02,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మంజునాథ కల్యాణ మండపంలో శు క్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రీసర్వే పూర్తయిన గ్రామాలయందు పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల వల్ల భూముల ధరలు పెరిగాయిఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించి రైతుల్లో కూటమి ప్రభుత్వం భరోసా నింపిందన్నారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం ప్రజల ఆశీస్సులేనని, దానిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా, ఈ నియోజకవర్గానికి తాను బిడ్డనేనని, జిల్లాకు ఒక కూలీగా పనిచేస్తానని ఉద్ఘాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా ప్రధాన కాలువను వెడల్పు చేశామని తెలిపారు. సుమారు 300 నుండి 400 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేసి, రూ. 3,800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉన్న నాయకులు ఐదేళ్లలో కనీసం ఒక మీటర్ కాలువ కూడా తవ్వలేకపోయారని, వారు అసమర్థులని విమర్శించారు. ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం వంటి ప్రాంతాలకు నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పెనుగొండ మండలంలో సగం తవ్వి వదిలేసిన కాలువలను ఈ రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. కోనాపురం పైపులైన్ పనులకు సంబంధించి మనిషి నడిచేంత పరిమాణంలో ఉన్న (6 అడుగుల) పైపులను కిలోమీటరు మేర వేశామని, పంప్ హౌస్, ఎలక్ట్రికల్ లైన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పట్టించుకోని బూదిగుమ్మ బ్రిడ్జి కోసం రూ. 100 కోట్ల రూపాయలు కేటాయించామని, నీటిలో పనులు చేయాల్సి ఉన్నందున ప్రత్యేక నిపుణులతో టెస్టింగ్ చేయిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల వల్ల భూముల ధరలు పెరిగాయని, తద్వారా ప్రజల ఆస్తుల విలువ పెరిగిందని పేర్కొన్నారు. కేవలం డబ్బులు పంచడం కంటే, ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేసి సంపద సృష్టించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు.' ఇది మా భూమి,మా హక్కు' అనేటటువంటి ఒక సంకల్పంఅనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కూడా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరగబోతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి నియోజకవర్గంలోని గుండ్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి.. ఈ రోజు రైతులందరికీ కూడా దాదాపు 544 మంది రైతులకు రాజముద్రను వేయించి 'ఇది మీ హక్కు, ఈ భూమి మీదే' అని సర్వే చేసి మీకు ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరుగుతోందన్నారు. 'ఇది మాది, మా భూమి, మా హక్కు, మా పేరుతో ఉంది' అనేటటువంటి ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా, రాష్ట్రంలో పెన్షన్ కార్యక్రమాన్ని ఎంతో బృహత్తరంగా చేపడుతూ ఇప్పటిదాకా దాదాపు రూ.50 వేల కోట్ల రూపాయలను ప్రతి ఒక్క వృద్ధులకు గానీ, వికలాంగులకు గానీ ఇచ్చామంటే దాన్ని గర్వకారణంగా మనం చెప్పుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అదేవిధంగా ఉచితంగా మహిళలకి స్త్రీ శక్తి కింద వాళ్ళకి ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత దాదాపు రూ.1200 కోట్ల రూపాయలు ఉచితంగా ప్రయాణం చేసే కోసమే ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, అన్నదాత సుఖీభవ , ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు అదేవిధంగా మత్స్యకారులకు డబ్బులు, మహిళలందరికీ దీపం-2 పథకం కింద మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం, తల్లికి వందనం కార్యక్రమం అమలు, రాష్ట్రంలో ఉన్నటువంటి యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టడం, ఇలా అనేక రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని, దీనిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చెయ్యాలిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 42 గ్రామాల్లో ఇప్పుడు రీ-సర్వే వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ఇప్పటికే పూర్తి అయిన గ్రామాల్లో 64 వేల పట్టాదారు పాసుపుస్తకాలు ప్రింట్ చేసుకొని, దానిలో కరెక్ట్ గా ఉంది అని తెలిసినవన్నీ కూడా రాబోయే ఎనిమిది రోజుల్లో అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైతే ఆయా మండలాల్లో రెండు మూడు గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్నాయో రైతులందరూ కూడా రెవెన్యూ సిబ్బందికి సహకారం అందించాలన్నారు. చాలా నిదానంగా సమయం తీసుకొని ప్రతి ఒక్కరికి నోటీసు ఇచ్చి, ఏదైతే అబ్జెక్షన్స్ ఉన్నాయో అవన్నీ తీసుకున్న తర్వాతే దాని మీద ఒక డెసిషన్ తీసుకొని రీ-సర్వే ముందుకు జరుపుతున్నా మన్నారు. రెవెన్యూ సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఏదైనా తప్పులు ఉన్నట్లయితే మీ ఆధ్వర్యంలోనే డెప్యూటీ తహసీల్దార్ ను పెట్టడం జరిగిందని, డిప్యూటీ తహసీల్దార్ ఒక ఆర్డర్ పాస్ చేసుకొని అక్కడికక్కడే ఉన్న విషయాలు తేల్చడం జరుగుతుందని, ఆ ప్రొసీజర్ కూడా రీ-సర్వేలోనే అమలు చేస్తున్నామన్నారు. దయచేసి అన్నీ వాడిన తర్వాత ఖచ్చితంగా మీ దగ్గర ఉన్న ల్యాండ్స్ అన్నీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. ఈరోజు ఈ ఒక్క గ్రామానికి సుమారుగా 550 పైన పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరు కూడా ఆ బయోమెట్రిక్ ఆథెంటికేషన్ తో ఈ పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం అనేది ఖచ్చితంగా ఆ వ్యక్తికే హ్యాండోవర్ చేయాలి కాబట్టి దయచేసి అందరూ బయోమెట్రిక్స్ తో తీసుకోవాలని, దీనికి కూడా ఏదైనా ఇష్యూ ఉన్నట్లయితే పరిష్కారం చేయడానికి సిద్ధంగానే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు గతవారం నుంచి మనం రెవెన్యూ క్లినిక్ కూడా మొదలుపెట్టడం జరిగిందని, ఒకవేళ ఏదైనా అర్జీ వచ్చినట్లయితే పి.జి.ఆర్.ఎస్ పద్ధతిలో, అక్కడికక్కడే విషయం తెలుసుకొని ఆర్డర్ అక్కడికక్కడే పాస్ చేసినట్టు రెవెన్యూ క్లినిక్ కూడా రాబోయే కాలంలో జిల్లాలో నడుపుతామన్నారు. అనంతరం పలువురు రైతులకు మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# రామకృష్ణారెడ్డి వర్ధంతి సభకు భారీగా తరలిరండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ పిలుపు

**అనంతపురం ప్రతినిధి, జనవరి 02, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయతీలోనున్న టీచర్ రామయ్య కాలనీలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణారెడ్డి 13వ వర్ధంతి, రామస్వరూపారెడ్డి 8వ వర్ధంతి లను ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు.

**వేల ఎకరాల సోత్రియం భూములు రైతులకు పంపిణీ**

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ... 1970 నుంచి 2023 వరకు రామకృష్ణారెడ్డి వేల ఎకరాల సోత్రియం భూములను వ్యవసాయ రైతులకు పంపిణీ చేసే విధానంలో గొప్ప పోరాటాలు చేశారని పేర్కొన్నారు. నగరంలోని గుత్తి రోడ్డు హమాలి అసోసియేషన్ నుండి జనశక్తి నగర్, కళావతమ్మ కాలనీ, రామయ్య కాలనీ, రామిరెడ్డి కాలనీ, ప్రకాష్ రోడ్డు కాలనీ తదితర కాలనీలను నిర్మించి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అందులో భాగంగా మిస్సమ్మ కాలనీ, సూర్య నగర్ భూ పోరాటాలపై, పెత్తందార్ల పై తిరుగులేని పోరాటాలు చేసిన వ్యక్తని కొనియాడారు. నగరపాలక సంస్థ మున్సిపాలిటీలో వాటర్ వర్కర్స్ యూనియన్, కాంటాక్ట్ వర్కర్స్, టైం స్కేల్, మినిమ్ స్కేల్ ఉద్యోగస్తుల సమస్యలపై పోరాటాలలో ప్రధాన పాత్ర పోషించి కొన్ని



భూ పోరాటాలలో అసువులు బాసినకామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి లకు విప్లవ జోహార్లు

వందల కుటుంబాలను ఆదుకున్నారని తమ ఆషాభావాన్ని వ్యక్తపరిచారు. అయితే మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా గెలిచి, కౌన్సిలర్ గా అడుగుపెట్టి అక్కడ జరుగుతున్న అన్యాయాలను, కాంట్రాక్టర్లు పైన అక్రమంగా పనిచేస్తున్న కౌన్సిలర్ల పైన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ పోరాటాలలో అసువులు బాసిన కామ్రేడ్ రామకృష్ణారెడ్డికి ఘనమైన నివాళులర్పించాలని పార్టీ పిలుపుమేరకు వర్ధంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు.

**గ్రానైట్ కార్మికుల కోసం అనేక పోరాటాలు**

రామకృష్ణారెడ్డి కుమారుడైన రామ స్వరూపారెడ్డి బీకాం పూర్తి చేసి 2015లో విప్లవ బాటలో అడుగుపెట్టి తన తండ్రి ఆశయాల కోసం పార్టీలో అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా బైపాస్ గ్రానైట్ హమాలీ అసోసియేషన్ తరపున కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి వారికి అండగా నిలిచారని తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. అంతేకాక నగరంలో కాలనీల సమస్యలపై స్పందించి అనేకమైన తీవ్ర సమస్యలను పరిష్కరించాడన్నారు. 2017 డిసెంబర్ 13న కామ్రేడ్ రామస్వరూపారెడ్డి అమరుడయ్యారన్నారు. నగరంలోని అనేక కాలనీల అభివృద్ధి కోసం పాటుపడ్డ రామ స్వరూప రెడ్డికి జిల్లా, నగర ప్రజలు కలిసి ఘనంగా వర్ధంతి సభలను నిర్వహించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. నాగరాజు, రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర నారాయణప్ప, పట్టణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి భాషా, పట్టణ పేదల సంఘం నగర కమిటీ నాయకులు కటారు రాజు, మున్నా, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యుడు ఉదయ్, అరుణోదయ కళాకారులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు కి ఘన స్వాగతం

**ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, కార్యకర్తలు**

**నాయకులు, కార్యకర్తల అభిమానం మరువలేనన్న పూల నాగరాజు**

**ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పూల నాగరాజు**



**అనంతపురం రాయదుర్గం, జనవరి 02,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారికి రాయదుర్గం పట్టణంలో ఘన స్వాగతం పలికారు. అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అయిన తర్వాత మొదటిసారిగా పూల నాగరాజు గారు మొదటిసారి రాయదుర్గంకి వెళ్లారు. పట్టణంలో టీడీపీ నాయకులు పూల నాగరాజు గారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా దశ భుజ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయదుర్గంలోని పూల నాగరాజు నివాసంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలందరికీ పూల నాగరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక బోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తనపై ఇంతటి అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి పూల నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, జిల్లా కార్యదర్శి కురుబ ప్రశాంతి, జిల్లా టిడిపి కోశాధికారి మహబూబ్ భాష, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు

## రాయలసీమ జిల్లాల జోనల్ రిటర్నింగ్ అధికారి కే. సతీష్ కుమార్ వెల్లడి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 2)** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా ప్రజాస్వామ్య పద్ధతిలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాయలసీమ జిల్లాల జోనల్ రిటర్నింగ్ అధికారి కే. సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కీలక విభాగమైన యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశం ఉండగా, మండల, అసెంబ్లీ, పార్లమెంట్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరగనున్నాయని వివరించారు. ఇందుకోసం యువజన కాంగ్రెస్ సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల ప్రక్రియ గత ఏడాది డిసెంబర్ 28 నుంచి ప్రారంభమైందని, నామినేషన్లు జనవరి 7 నుంచి 16 వరకు స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ జనవరి 26తో ముగుస్తుందని స్పష్టం చేశారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి జి. నాగ మధు యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బి. మహేంద్ర నాయుడు, నాయకులు మారుతీ రావు, శ్రీనివాస్ యాదవ్, శ్రీనీద్ రాయల్, ప్రదీప్ రాయల్, దేవిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను కలిసిన బోయకొండ దేవస్థానం ఉప కమిషనర్ ఏకాంబరం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 02 రిపబ్లిక్ న్యూస్** ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న మరియు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి నూతనముగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, మర్యాద పూర్వకముగా కలిసి దేవస్థానమునకు శ్రీ అమ్మవారి దర్శనార్ధము విచ్చేయవలసినదిగా ఆహ్వానించారు ఈ కార్యక్రమములో అన్నమయ్య జిల్లా, దేవదాయ శాఖ, సహాయ కమీషనరు శ్రీ విశ్వనాధ్ గారు, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పులకుర్తి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**కోడుమూరు ప్రతినిధి, జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)** కోడుమూరు మండలం పులకుర్తి గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 2 నుంచి 9 తేదీ వరకు గ్రామసభలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్తట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడం జరుగుతుంది, పులకుర్తి గ్రామంలో,కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కోడుమూరుఎమ్మెల్యేబొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వీఆర్వో, తెలుగుదేశం నాయకులు వై సురేంద్ర, బి వెంకటేశ్వర్లు, ఎం చిన్న రాముడు ఎం చిన్న గ్రామ తులార్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేసిన ముక్కా రూపానంద రెడ్డి.







**ఓబులవారిపల్లి జనవరి 12రిపబ్లిక్ న్యూస్.** నూతన పట్టాదారు పాసుబుక్కులు మరియు భూహక్కు యాజమాన్య పత్రాలు రైల్వేకోడూరు ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం రైల్వే కోడూరు మండలం గంగరాజుపురం గ్రామంలో నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగాముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఇూా రీసర్వే ద్వారా రైతులకు భూమి యాజమాన్య హక్కులపై పూర్తి భద్రత కలుగుతుందని అన్నారు. నూతన పట్టాదార్ పాస్‌బుక్కులు అందడం వల్ల భూ వివాదాలకు చెక్ పడుతుందని, పారదర్శక పాలనకు ఇది నిదర్శనమని తెలిపారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరంఅరవ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమి హక్కులపై పూర్తి స్పష్టత లభించడమే కాకుండా, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల్లో ఇది ఒక కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు తాసిల్దార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రాఘవరాజుపురం వీఆర్వో తదితర అధికారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొడ్డువాని పల్లె గ్రామంలో 100 సంవత్సరాలనుండి సాగులో ఉన్నటువంటి భూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రీ సర్వేను ఆపాలి

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 2,( రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం రోజున, ఓర్వకల్ మండలం బొడ్డువాని పల్లె గ్రామంలో 100 సంవత్సరాల నుండి సాగులో ఉన్నటువంటి భూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రి సర్వే ను ఆపాలంటూ ఓర్వకల్ మండల డిప్యూటీ ఎమ్మార్వో ని బొడ్డువాని పల్లె గ్రామ ఎస్సీ బీసీ మైనార్టీ రైతులు అభ్యంతరాలు తెలియజేశారు, 02/01/2025 తేదీన బొడ్డువాని పల్లె గ్రామంలో రీ సర్వే ను ఆపాలంటూ బొడ్డువాని పల్లె గ్రామ ఎస్సీ బీసీ మైనార్టీ చిన్న కారు రైతులు ఓర్వకల్లు మండలం డిప్యూటీ ఎమ్మార్వో కి అభ్యంతరం తెలియజేశారు,గత 100 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి ఎస్సీ బీసీ మైనార్టీ భూములను ఆన్లైన్లో ఎక్కించి పట్టా పాస్ పుస్తకాలు కావాలంటూ 29/12/2025 తేదీన కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి ని బొడ్డువాని పల్లె గ్రామ ఎస్సీ బీసీ మైనారిటీ రైతులందరూ కలిశారు, అయితే అందులో భాగంగా కర్నూలు కలెక్టర్ ఓర్వకల్లు మండల ఎమ్మార్వో ని 15 రోజుల లోపు సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు, అయితే భూ సమస్య పరిష్కారం కాకుండానే రీ సర్వే చేయడంతో బొడ్డువాని పల్లె గ్రామ ఎస్సీ బీసీ మైనార్టీ చిన్న కారు రైతులు ఓర్వకల్లు మండల డిప్యూటీ ఎమ్మార్వో ని రీ సర్వేను ఆపాలంటూ అభ్యంతరం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్,ఆంజనేయులు, మహేంద్ర బాబు,మనోహర్,రాజీవ్, కృష్ణుడు, శ్రీరాములు,రఘు, నాగరాజు, పెద్ద ఉషనయ్య ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొనడం జరిగింది



# అనంతరాజుపేటలో గోకులం షెడ్డును ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్.





**ఓబులవారిపల్లి జనవరి 2 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట లో గోకులం షెడ్డును శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, మరియు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఉమ్మడిగా గోకుల షెడ్డు కు పూజా కార్యక్రమంలో నిర్వహించి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి విచ్చేసిన రూపానంద రెడ్డి ఆరవ శ్రీధర్ లకు స్థానిక మహిళలు హారతి ఇవ్వగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు వారికి శాలువ కప్పి ఘన స్వాగతం పలికారు, అనంతరాజుపేట పంచాయతీలో పల్లె



పండుగ2.0 లో భాగంగా గ్రామీణ స్వయం ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేసిన ఈ గోకులం షెడ్డు ను వారు ప్రారంభించడం జరిగినది,ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ మాట్లాడుతూ గోకులం షెడ్ ద్వారా పశుపోషణ చేస్తున్న రైతులు, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కుటుంబాలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు రైతులకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ జి మరియు బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# శ్రీకాకుళం జిల్లాకు రైల్వేశాఖ శుభవార్త

## పలు ప్రాజెక్టులకు ఆమోదం

## ఎక్స్ వేదికగా రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి2:



శ్రీకాకుళం జిల్లా వాసుల దీర్ఘకాలిక రైల్వే డిమాండ్లకు పరిష్కారం లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వేలాది మంది ప్రయాణికుల సౌలభ్యం కోసం రైల్వే శాఖ.. జిల్లాలోని కీలక రైల్వే స్టేషన్లలో హాల్ట్లు మంజూరు చేసిందని తెలిపారు. పూరి–అహ్మదాబాద్ ఎక్స్ప్రెస్.. ఇచ్ఛాపురం వద్ద, బెరంపురం– విశాఖపట్నం ఎక్స్ప్రెస్.. తిలారు వద్ద, భువనేశ్వర్ – న్యూ విశాఖపట్నం ఎక్స్ప్రెస్.. బారువ వద్ద హాల్ట్కు అనుమతిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. రైళ్ల నిలుపుదల త్వరలోనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్కు రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని ప్రామాణికంగా తీసుకుని, ఈ అంశంపై ఎంతోకాలంగా నిరంతరం కృషి చేస్తున్నాను. సానుకూల స్పందన ఇచ్చి సహకరించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం శ్రీకాకుళం జిల్లాకు మెరుగైన రైలు సౌకర్యాలు, అభివృద్ధి దిశగా వేసిన ఒక ముఖ్యమైన అడుగని రామ్మోహన్నాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

----------------

# స్కూలు బస్సు బోల్తా..తప్పిన ప్రమాదం

ఖమ్మం,జనవరి2: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెశిశ్పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెశిశ్పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణెశిశ్పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

# సంక్రాంతి రద్దీ దృష్ట్యా టోల్ వసూళ్లు ఆపండి

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన ఎంపి సనా సతీశ్



అమరావతి,జనవరి2:
సంక్రాంతి సందర్భంగా టోల్ప్లాజాలో టోల్ వసూళ్లను నిలిపివేయాలంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఎంపీ సనా సతీష్ కోరారు. సంక్రాంతికి హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఏపీలోని సొంత గ్రామాలకు వస్తారని.. ఫలితంగా హైదరాబాద్–విజయవాడ రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని టోల్ వసూళ్ల నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు. సంక్రాంతి పండుగ కారణంగా హైదరాబాద్లో ఉంటున్న ఏపీ వాసులు పెద్ద ఎత్తున తమ తమ స్వస్థలాలకు వెళ్తుంటారని.. ఫలితంగా హైదరాబాద్–విజయవాడ రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందన్నారు ఎంపీ సనా సతీష్. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. పంతంగి, కొర్లపహడ్, చిల్లకల్లు, కీసర టోల్ ఎ÷–లాజాల వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుందన్నారు. ఈ కారణంగా తెలుగు ప్రజలకు సమయం ఆదా అవ్వడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు టోల్ఎ÷–లాజాల వద్ద టోల్ వసూళ్లను మాఫీ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు ఎంపీ సనా సతీష్. దీని వలన ప్రయాణం సాఫీగా జరిగి ఇళ్లకు క్షేమంగా చేరుకుంటారని అన్నారు. సంక్రాంతి పండుగను అందరూ సాంప్రదాయ బద్ధంగా జరుపుకునేందుకు అవకాశం కలుగుతుందని.. తమ విజ్ఞప్తిని పరిశీలించాలంటూ కేంద్ర మంత్రిని కోరారు ఎంపీ.

----------ద

# ఓర్వకల్ ఎమ్మార్వో శకునాల గ్రామంలో

# వీఆర్వో లేరని తెలిసి కూడా కొత్త పాసు పుస్తకాలు ఇస్తారని చాటింపు

## పనులు మానుకొని విఆర్వో లేనందువలన తిరిగి వెళ్ళిపోయిన రైతులు








**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలో ఓర్వకల్ ఎమ్మార్వో విద్యాసాగర్ వీఆర్వో రిటైర్మెంట్ ఆయన సంగతి తెలిసి కూడా శకునాల గ్రామంలో చాటింపు వేయడం రైతులకు చాలా ఇబ్బంది కలిగించారు, ఎందుకంటే రైతులు పొలాల పనులు మానుకొని రైతులు శకునాల గ్రామం రైతు భరోసా కేంద్రం దగ్గరికి వచ్చారు, కానీ, అక్కడ శకునాల సచివాలయం సర్వేరు రైతులకు వీఆర్వో రిటైర్మెంట్ అయినందువలన కొత్త వీఆర్వో ని నియమించే వరకు కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం జరగదు అని అన్నారు, ఎందుకంటే వీఆర్వో తమ్ము వెయ్యాలి కాబట్టి కొత్త వీఆర్వోను నియమించే వరకు పాసు పుస్తకాలు ఇవ్వడం జరగదు, వీఆర్వో రిటైర్మెంట్ అవడంతో శకునాల గ్రామంలో కొత్త పాసుపుస్తకాలు ఇవ్వలేదు కానీ శకునాల గ్రామంలో జనవరి 1 తేదీ రైతు భరోసా కేంద్రంలో కొత్త పాసు పుస్తకాలు ఇస్తారు,అని చాటింపు వేశారు కానీ ఇక్కడ వీఆర్వో లేనందువలన రైతులు వచ్చి వినికి వెళ్లారు,ఓర్వకల్ ఎమ్మార్వో కు తెలిసి కూడా చాటింపు వేయడం ఏంటి అని రైతులు అంటున్నారు, కావున శకునాల గ్రామానికి వీఆర్వో ని నియమించాలని ఓర్వకల్ ఎమ్మార్వో కు రెవెన్యూ అధికారులకు శకునాల గ్రామ రైతులు కోరుకుంటున్నారు

# యువతి పెళ్లికి నిత్యవసర సరుకులు అందజేత



యువతి పెళ్లికి నిత్యవసర సరుకులు అందజేసిన ట్రస్ట్ చైర్మన్ నిర్మల మురళి




విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన చైర్మన్ నిర్మల మురళి

**అనంతపురం ప్రతినిధి, జనవరి 02,(రిపబ్లిక్ న్యూస్)**నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ముస్లిం యువతి పెళ్లికి నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ మురళి మాట్లాడుతూ నగర శివారులోని ఓ పేద కుటుంబానికి చెందిన ముస్లిం యువతికి వివాహం నిశ్చయమైంది. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిర్మలమురళి పుట్టినిల్లు ఆశ్రమంలో వివాహానికి సరిపడా శుక్రవారం 25 రకాల నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ పెళ్లి అనేది ఒక మంచి కార్యమని, మంచి కార్యాలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఇలాంటి మంచి కార్యక్రమాలకు తాము సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. పేదరికం అనేది శాశ్వతము కాదని, ఇవాళ సహాయం పొందిన వారు తమలాంటి మరికొంతమందికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ అవసరంలోను, ఆపదలోన ఉన్నవారికి సేవ చేయాలన్నారు. జీవన విధానంలో సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా విష్ణువర్ధన్ అనే విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. నగర శివారు ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ ఎంఎస్సి చదువుతున్నాడు. ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఈ విద్యార్థికి రూ.5 వేల నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. వాటితో పాటు నూతన దుస్తులు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వటానికి పుస్తకాలు, ఇలా మొత్తం రూ.10 వేల ఖర్చుతో విలువైనవి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ అమ్మ రత్నాదేవి గారి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలతో విద్యార్థికి చేసిన సహాయం మరువలేనిదన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించి తన కష్టనష్టాలను తెలుసుకొని తన లాంటి విద్యార్థులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు. ప్రమాదాలుజరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఏకాగ్రతతో నిదానముగా వాహనాలు నడపాలని అలాగే రోడ్డుపై రాను పోను సందర్భాలలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ కోసమే ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. దేవుడు మనకు ఇచ్చిన ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకునేలా మలచుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

## రైతులకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించండి - ఎక్కడా రెవిన్యూ సమస్యలు ఉండకూడదు

## రైతును రాజు చేయాలన్నదే చంద్రబాబు ధ్యేయం -పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్య సాయి ఆమడగూరు, జనవరి 02,(రిపబ్లిక్ న్యూస్):**



ప్రతి రైతు మోహాల్లో ఆనందం కనిపించేలా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఆమడగూరు మండలం చీకరేవుల వాండ్లపల్లి లో రీ సర్వేలో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు.

**ఎవరి ఆస్తి వారికే కల్పించే విధంగా ప్రభుత్వం పూర్తి భద్రత**

ఈ సందరరేగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఆస్తి విషయాల్లో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు తగ్గిపోయి కుటుంబానికి పూర్తిగా దూరమైపోతున్నాయని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని పూర్తిగా అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా రెవెన్యూ సమస్యలు లేకుండా చేయాలని అందుకు రెవిన్యూ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పారదర్శకంగా రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరి ఆస్తి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకం రైతులకు అందిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ప్రతి రైతు పాస్ పుస్తకాల్లో జగన్ ఫోటోను ముద్రించి ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకొచ్చి ఆస్తులకు భద్రత లేకుండా చేసే ప్రయత్నం చేయడంతో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ విషయాన్ని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ జగన్ ప్రభుత్వం అలాగే ముందుకు పోయిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తీసుకొచ్చిన టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే రెండో సంతకంతో వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సంబంధించిన ఆస్తులు వారికే చెందే విధంగా ప్రభుత్వం నూతన పాస్ పుస్తకాల్లో ఎలాంటి ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో వీటిని మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. ఎవరి భూమి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం నిజమైన రైతులకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. 2026లో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. క్షేత్రస్థాయిలో రెవిన్యూ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తక్షణం ఆ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

**ఎక్కడ చూసినా ఆస్తి సమస్యలే ఎక్కువ**

మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ వివాదాలకు స్వస్తి పలకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రీ సర్వేలో భాగంగా రైతులకు వారికి హక్కు కలిగిన భూములను ఇచ్చే విధంగా నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తుందని తెలిపారు. ఎక్కడ చూసినా ఆస్తి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని వాటికి రెవిన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా త్వరలోనే 22%ఝ% లో ఉన్న భూములకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని తెలిపారు. గతంలో జాయింట్ కలెక్టర్లకు 22%ఝ% అధికారం ఉండేదని ప్రస్తుతం ఆర్డీఓ లకు ఈ అధికారం కల్పిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ ఆస్తితగాదాలు రెవిన్యూ సమస్యలు లేకుండా చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులతో అర్జీలు స్వీకరించారు. అనంతరం నూతన పాస్ పుస్తకాలను రైతులకు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమడ గూరు సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,మండల ఇన్చార్జి తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ , రైతు సంఘం జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప ,టిడిపి యువ నాయకులు శ్యాంబాబు టిడిపి నాయకులు వెంకట రెడ్డి, ఎల్ఐసి నరసింహులు ,రాజా రెడ్డి,వలిపి సోమశేఖర్ , కుమార్ రెడ్డి ,నాగేంద్ర రెడ్డి,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొలెరోను ఢీకొన్న ఐచర్ వ్యాన్ ప్రమాదంలో ఇద్దరు మృతి

## నంద్యాల వద్ద బస్సు బోల్తా ఘటనలో ప్రయాణికలుకు గాయాలు

అనంతపురం,జనవరి 2: మడకశిర మండలం అగ్రంపల్లి గ్రామం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో గూడ్స్ వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వాహనాల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఒకరు మడకశిర పట్టణానికి చెందిన వడ్రపాలెం రఘురాం, మరొకరు సీకే పల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంపై ఆయా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నంద్యాల జిల్లాలోని చాబోలు వద్ద జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి.. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో.. వాహనాలు బారులు తీరాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను నియంత్రించారు.

# తాడిపత్రి బాగుకోసమ దీక్ష చేసా

## తాడిపత్రి ఆదాయవ్యవయాలపై ఫ్లెక్సీ ఏర్పాటు

## మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడి

అనంతపురం,జనవరి 2: తాడిపత్రి బాగుకోసమే దీక్ష చేస్తున్నానని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్లో ఉన్న గాంధీ విగ్రహం ఎదురుగా గురువారం ఆయన దీక్ష చేయడం జిల్లాలో సంచలనం రేకెత్తించింది. మున్సిపాలిటీ ఆస్తులను ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతోనే దీక్ష చేపట్టానన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దీక్ష చేసినట్లు ఆయన తెలిపారు. తాడిపత్రి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం ఎంత ఖర్చు ఎంత అన్న విషయం ప్రజలకు తెలపాలని ఫ్లెక్సీని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఎక్కడా లేదని చెత్తను గార్బేజీ వాహనాల్లోనే వేస్తున్నారన్నారు. 2026 సంవత్సరం చివరికల్లా తాడిపత్రిని నంబర్–1 మున్సిపాలిటీగా చేస్తానన్నారు. భూగర్భనీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధిచేసి సమీపంలోని అర్జాన్ స్టీల్ఎ÷–లాంట్కు సరఫరా చేసి ఆదాయం సమకూర్చుతున్నామన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీకి 270ఎకరాలు ఆస్తి ఉందని వాటివిలువ దాదాపు రూ.2వేల కోట్లు అన్నారు. మున్సిపాలిటీ అ÷–దదెరూముల ద్వారా దాదాపు రూ. 3కోట్లు వస్తుందన్నారు. శానిటేషన్ ద్వారా మరో రూ.25లక్షలు వచ్చేలా వనరులను సమకూర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# మైతాపూర్ అటెండర్ తలారి పెద్ద భీమయ్య పదవి విరమణ

## సన్మానించిన మైతపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

**రాయికల్ పట్టణం జనవరి 02( రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా పని చేసి నేడు పదవి విరమణ పొందిన తలారి పెద్ద భీమయ్య నీ సన్మానించిన మైతాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణి రాజేష్ ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, మండల విద్యాధికారి రాఘవులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, విద్యాకమిటి చైర్మన్ శ్యామల మరియు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాయికల్ బోరు బావిలో మురికినిరు చేరి కలుషితం అవుతున్నాయని సిమెంట్ వెయిూశీచిన....

## ---కాంగ్రెస్ యువజన నాయకుడు బత్తిని నాగరాజు





**రాయికల్ పట్టణం జనవరి 02( రిపబ్లిక్ న్యూస్)**మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పనిచేయకుండా బోరుబావిలో మురికి కాలువ నీరు కలువడం తో అది గమనించిన ఈ విషయం మాజీ కౌన్సిలర్ కు మున్సిపల్ కమిషనర్ కు తెలిపిన పట్టించుకోక తానే స్వయంగా మురికినీరు కలవకుండా సిమెంట్ వేయించడం కాంగ్రెస్ యువజన నాయకుడు బత్తిని నాగరాజు వేయించడము జరిగిందిరాయికల్ పట్టణంలో 9వ వార్డులోని కల్లు మండవ దగ్గర చాలా రోజుల నుండి రిపేర్ లో ఉన్న బోరు మురికి నీటితో కలుషితం అవ్వడం వల్ల ఈ విషయం కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి అయిన బత్తిని నాగరాజు దృష్టిలో రావడంతో దగ్గర ఉండి బోరు దగ్గర సిమెంట్తో చేయించడం జరిగింది

# థాయిలాండ్‌మయన్మార్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు విముక్తి

## కేంద్ర విదేశాంగ శాఖ సమర్థ చర్యలు 297 మంది తెలుగు యువతకు రక్షణ

## నకిలీ ఉద్యోగాల పేరిట యువకుల అక్రమ రవాణా

**మల్లాపూర్ జనవరి 2 (రిపబ్లిక్ న్యూస్)**థాయిలాండ్‌మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని టాచిలేక్, ష్వే కొక్కో, మయావాడీ ప్రాంతాలకు తెలుగు యువతను నకిలీ ఉద్యోగ ఆఫర్లతో మోసం చేసి, సైబర్ నేరాలలో బలవంతంగా పనిచేయిస్తున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.లోక్‌సభలో అంశం ప్రస్తావన కేంద్రానికి ఫిర్యాదుఈ అంశాన్ని లోక్‌సభ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి లోక్‌సభ రూల్ 377 కింద ప్రస్తావించగా,విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం, ఈ ఘటనల్లో మొత్తం 2,545 మంది భారతీయులు అక్రమంగా తరలించబడినట్లు గుర్తించారు.2,390 మంది భారతీయులకు విముక్తి కల్పించారు.భారత రాయబార కార్యాలయాలు (థాయిలాండ్, మయన్మార్) చేపట్టిన చర్యల ఫలితంగా ఇప్పటివరకు2,390 మంది భారతీయులను సురక్షితంంగా రక్షించారు.తెలుగు రాష్ట్రాల నుంచి 316 మంది బాధితులుఈ ఘటనల్లోఆంధ్రప్రదేశ్ & తెలంగాణకు చెందిన 316 మంది బాధితులుగా గుర్తింపుఅందులో 297 మంది ఇప్పటికే సురక్షితంగా రక్షించబడ్డారు.భారతీయుల భద్రతకు కేంద్రం అత్యున్నత ప్రాధాన్యతవిదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ గారు స్పష్టం చేశారు

# ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?

## స్పీకర్ తీరుపై జగదీశ్ రెడ్డి అసహనం

హైదరాబాద్,జనవరి2: అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయిందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వనన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.

# వివాదంలో గ్రోక్ చాట్‌బాట్

## తక్షణ చర్యలకు శివసేన ఎంపి డిమాండ్

న్యూఢిల్లీ,జనవరి2::ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. అసభ్య పదాలు, తిట్లతో విరుచుకుపడుతున్నట్లు గ్రోక్‌పై ఆరంభంలో విమర్శలు వచ్చాయి. రాజకీయంగానూ పక్షపాతంగా ఉందన్న ఆరోపణలూ వినిపించాయి. తాజాగా ఓ కొత్త ట్రెండ్ కారణంగా గ్రోక్ మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణ మహిళ ఫొటోను అశ్లీలంగా మార్చాలని ప్రాంప్ట్ ఇవ్వడం, దానికి గ్రోక్ సంకోచం లేకుండా సమాధానం ఇస్తుండడం వివాదస్పదమవుతోంది. దీంతో మహిళల మార్ఫింగ్ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. మహిళల గోప్యతకు సంబంధించిన ఈ అంశంపై తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా ఎక్స్‌లో నడుస్తున్న అసభ్యకర ట్రెండ్ గురించి మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నా. ఏఐ గ్రోక్‌ను ఉపయోగించి కొందరు మహిళల చిత్రాలను మార్ఫ్ చేస్తున్నారు. మహిళ ఫొటోలను అశ్లీలంగా మార్చాలని గ్రోక్‌కు ప్రాంప్ట్ ఇచ్చి.. వచ్చిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. ఏఐని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదు. గ్రోక్ కూడా ఇలాంటి ప్రాంప్ట్‌లను అంగీకరిస్తోంది. ఇది మహిళల భద్రతకు, వారి హక్కులకు భంగం కలిగిస్తోంది. ఇది కేవలం అనైతికమే కాదు.. నేరం కూడా అని ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

-----

# రాయికల్ మండల గిరిజన గ్రామాలైన కైరగుడేము కట్కాపూర్ దావన్ పల్లి గ్రామాలకు ఎస్సారెస్పీకాలువ నీళ్లు వదలండి

## ----కట్కాపూర్ ధావన్ పెల్లి కైరగూడెం వస్తాపూర్ గ్రామ సర్పంచ్ ల డిమాండ్

**రాయికల్ పట్టణం జనవరి02( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ ధావన్ పల్లి వస్తాపూర్ కైరిగూడెం గ్రామాల సర్పంచులు మాలోతు ప్రసాద్ పడాల పూర్ణిమ తిరుపతి కురుమ మాల్లవ్వ గుగులోతు తిరుపతి ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు అందరు కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సారెస్పీ ఎస్సీ ని కలిసి చివరి గిరిజన గ్రామాలకు సాగునీరు అందడం లేదని దానితో ఈ గ్రామాల రైతులు సాగునీటి తాగునీటితో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా జగిత్యాల్ నుండి రాయికల వస్తాపూర్ కట్కాపూర్ మీదుగా ధావన్ పల్లి బస్సు గతంలో నడిచేది కానీ గత కొన్ని రోజులుగా ఆర్టీసీ బస్సు బందు చేయడం వలన ఇక్కడి గ్రామాల



ప్రజలు మండల కేంద్రానికి పోవడం చాలా ఇబ్బందిగా ఉండడం వలన తప్పకుండా బస్సు పునరుద్ధరిశీచాలని ఆర్టీసీ డిఎం ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా కట్కాపూర్ గ్రామంలో గతంలో మినీ సహకార సంఘం ఉండేది భూపతిపూర్ సహకార సంఘం అయినప్పుడు కట్కాపూర్ మినీ సహకార సంఘాన్ని భూపతిపూర్ లో విలీనం చేయడం జరిగింది మళ్లీ ఇప్పుడు కేంద్రం ఆదేశాలతో కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు తిరిగి కట్కాపూర్ సహకార సంగం ఏర్పాటు చేయాలని గతంలో కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఎంపీ అరవిందుకు వినతి పత్రం ఇవ్వడం వలన ప్రాసెస్ అయిపోయింది ఈ విషయంపై డిసిఒ కలవడం జరిగింది

# కొండగట్టు ఆలయఅభివృద్ధికి నిధులు ఇవ్వాలని గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేయాలనీ.

## ----మండలిలో మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్ రమణ

**రాయికల్ పట్టణం జనవరి02( రిపబ్లిక్ న్యూస్)**

ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద దేవాలయం జగిత్యాల జిల్లా కేంద్రానికి అతి చేరువలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం ప్రధాన మైన పుణ్యకేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ యాదగిరి గుట్ట,వేములవాడ రాజన్న దేవాలయాలకు అనుగుణంగా ఉండాలనే భావనతో కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలనీ 100కోట్లతో జీవో కూడా ఇవ్వడం జరిగింది అని శాసన మండలి లొ ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ పనులనిమ్మిత్తం జీవో ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటి వరకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను ప్రస్తుత ప్రభుత్వం పూర్తీ



చేయకపోవడం చాల బాధాకరం 2023 ఫిబ్రవరి 7న రోజున ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పనులను నిలిపివేశారు దానిలో భాగంగా దేవాలయం కొండగట్టు పుణ్యక్షేత్రంలోని అంజన్న దేవాలయం పనులను కూడా నిలిపివేశారు గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెనువెంటనే అమలు చేయాలిగత ప్రభుత్వం హయాంలో పెద్దలు కెసిఆర్ ప్రభుత్వ పరంగా ఉండే 600 ఎకరాల భూమిని కొండగట్టు దేవాలయ పరిధిలోనికి తీసుకువచ్చి దేవాలయానికి కలెక్టర్ ద్వారా ప్రోసిండింగ్ కాపీ కూడా ఇవ్వడం జరిగింది నేటి వరకు అమలు చేయక పోవడం శోచనీయం మరియు ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొండగట్టు ఆలయ అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని లక్షలాది మంది భక్తుల విశ్వాసాలకు కేంద్రబిందువైన ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేస్తు అందువల్ల,గత ప్రభు

# జగన్ పీడ వదిలించుకున్నారు

## దానకర్ణుడిలాగా పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో

## ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పేరుతో దోపిడి -ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి







**బండి ఆత్మకూరు జనవరి 2 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆయన సొంత భూమి పంచి దానకర్ణుడిలాగా నిస్వార్ధ సేవలు అందించినట్టు రైతుల పట్టాదారు పాసు పుస్తకాల పై ఆయన ఫోటో ముద్రించుకొని రైతుల భూములు కొట్టేయాలని చూశాడని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో రైతులు బలయ్యారని ఆయన మండిపడ్డారు.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ పీడ విరగడ చేసుకుని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.ఐదేళ్ల జగన్ పాలనలో భూములున్న పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు రీ సర్వే కంటిమీద కునుకు లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామంలో జరిగింది.కార్యక్రమంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, తహశీల్దార్ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేద ప్రజల భూములను తాకట్టు పెట్టాలని చూశారని, ఇది గమనించిన ప్రజలు వైసీపీ పార్టీకి అధికారం లేకుండా చేశారని అన్నారు. ఇష్టానుసారంగా రీ సర్వే చేపట్టి రైతుల జీవితాలతో చెలగాట మాడారని దుయ్యబట్టారు. తాతల ముత్తాతల కాలం నుంచి సాగులో ఉన్న రైతుల భూములపై జగన్ ఫోటోలు,పార్టీ ముద్రలు ముద్రించి రైతులను అపహాస్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూ సమస్యల పరిష్కారం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు.ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీలో తప్పులు ఉంటే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని పరిశీలించి పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ కోల్లబత్తుల కార్తీక్ తెలిపారు. ఏ కోడూరు గ్రామంలో పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు 52019 పట్టా దారు పాసు పుస్తకాలు వచ్చాయని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గానికి 7788, బండి ఆత్మకూరు మండలానికి 3640 పాసు పుస్తకాలు మంజూరయ్యారన్నారు. ఏ.కోడూరు గ్రామానికి 1258 పాసు పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. పాసు పుస్తకాల ముద్రణలో ఏవైనా తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలనీ సూచించారు.వాటిని పరిష్కరించి రాజముద్రలతో కూడిన నూతన పాసు పుస్తకాలను రైతులకు మంజూరు చేస్తామన్నారు.అనంతరం మంజూరైన పట్టాదారు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కె సి కెనాల్ ప్రాజెక్టు అధ్యక్షుడు బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగంగ డైరెక్టర్ మనోహర్ చౌదరి , హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, వ్యవసాయ అధికారులు పవన్ కుమార్,ఏపీఓ వసుధ, ఎంఈఓలు మోహన్ రెడ్డి, యశోద, సూపర్వైజర్ రమాదేవి, మండల సర్వేయర్ నాగ ప్రసాద్,ఆర్ ఐ నరసింహులు, వీ ఆర్ ఓ లు,టిడిపి నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట రెడ్డి, సొసైటీ చైర్మెన్ సుబ్బారెడ్డి,మోహన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, శివకుమార్, కంచర్ల చిన్న లింగారెడ్డి, పాల శంకర్, పాపయ్య,వెంగళరెడ్డి పేట శివయ్య,వెంకటాపురం శ్రీనువాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఆత్మహత్యపై మహిళ ఆందోళన

## కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా

కడప,జనవరి 2:: తన భర్త మృతికి సుధాకర్ నాయక్‌తోపాటు సీకే దిన్నే పోలీసులే కారణమని ఆరోపిస్తూ మహేంద్ర నాయక్ భార్య సౌజన్యతోపాటు జీజీఎస్ తండా వాసులు శుక్రవారం కడప డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ డీఎస్పీని వారు డిమాండ్ చేశారు. దీంతో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కడప జిల్లా జీజీఎస్ తండాకు చెందిన మహేంద్ర నాయక్ గతంలో అప్పు చేశారు. ఆ అప్పు తీర్చాలంటూ అతడిపై అప్పు ఇచ్చిన వారు తరచూ ఒత్తిడికి గురి చేస్తున్నారు. వారి వేధింపులు తాళలేక.. జీజీఎస్ తండాకు చెందిన మహేంద్ర నాయక్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో తన భర్త మృతికి అప్పు ఇచ్చిన సుధాకర్ నాయక్, సీకే దిన్నే పోలీసులే కారణమని వారు ఆరోపిస్తున్నారు. తీసుకున్న అప్పు చెల్లించకుంటే చంపేస్తానంటూ సుధాకర్ నాయక్.. తన భర్తను బెదిరించాడని మహేంద్ర నాయక్ భార్య సౌజన్య తెలిపింది. తమకు న్యాయం చేయకుంటే .. ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీంతో డీఎస్పీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.

# ఎమ్మెల్యేతో మహిళ వాగ్వాదం..

# నన్ను ఏమైనా చంపిస్తావా..!

**బండి ఆత్మకూరు,జనవరి 2, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం అయ్యవారి కోడూరు గ్రామంలో భూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో గ్రామానికి చెందిన మహిళ భారతి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో వాగ్వాదానికి దిగారు. తన మనవడు అనారోగ్యంతో ఉంటే.. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే ఇంటి దగ్గరకు వెళితే అప్లికేషన్ తీసుకోలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మహిళకు నేను చెప్పేది వినాలని తెలిపారు. ఎక్కువ మాట్లాడడంతో ఎస్ఐ జగన్మోహన్ ను పిలిపించి ఆమెను పంపించడం జరిగింది.

## నంద్యాల జిల్లాలో KGBV & ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టళ్లలో నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని KGBV పాఠశాలలు (టైప్3) మరియు ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టళ్లలో లలో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎ.పి. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, నిత్యానంద రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ANM, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్‌డే వాచ్‌మాన్ / నైట్ వాచ్‌మాన్, అటెండర్, స్వీపర్‌స్కావెంజర్, వార్డెన్, పార్ట్ టైం టీచర్, చౌకిదార్ పోస్టులకు సంబంధించిన ఖాళీల వివరాలు, అర్హతలు, దరఖాస్తు నమూనా మరియు మార్గదర్శకాలు **https//samagrashikshanandyal.blogspot.com** వెబ్‌సైట్‌లో పొందుపరచడమైనది. అర్హులైన అభ్యర్థులు 03.01.2026 నుండి 11.01.2026 వరకు సాయంత్రం 5.00 గంటల లోపు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష కార్యాలయం, నంద్యాల లో సమర్పించవలసిందిగా తెలియజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(పబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్ పబ్లిక్ పర్సెప్షన్) ఈ నెలలో 80 శాతానికి పైగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్స్ సమస్యలు, ఏజెంట్ స్పేస్‌కు సంబంధించిన డాక్యుమెంట్ అప్లోడ్స్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చేసి, ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెలలో ప్రజల సంతృప్తి 80 శాతానికి పైగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపడతామని తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపర్చే చర్యల్లో భాగంగా, బేతంచర్ల మండలంలోని మద్దిలేటి స్వామి దేవస్థానాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, సౌకర్యవంతమైన దైవ దర్శనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదే విధంగా ప్రసాద నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా భక్తుల ప్రమాణాలకు అనుగుణంగా అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎఫ్ – లైన్ పిటిషన్ల పరిష్కారంలో డిజిటల్ అసిస్టెంట్లకు మరింత అవగాహన కల్పించి, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు కట్టుబడి అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

## జాతీయ స్థాయి ట్రెడిషనల్ ఆర్చరీలో

# కర్నూలు క్రీడాకారుల సత్తా

## 7 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలతో ఏపీ జట్టు ఘన విజయం

### క్రీడాకారులను అభినందించిన డీఐజీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 2)**
హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 27, 28, 29 తేదీలలో నిర్వహించిన 5వ జాతీయ స్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ట్రెడిషనల్ ఆర్చరీ జట్టు తరఫున 30 మంది క్రీడాకారులు పాల్గొని 7 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను డీఐజీ / కర్నూలు ఇన్‌చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అభినందించారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం ఎంతో కష్టసాధ్యమని, అందులో కర్నూలుకు చెందిన క్రీడాకారులు ముందుండటం గర్వించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో వారు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రెడిషనల్ ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు, కర్నూలు త్రీ టౌన్ ఎస్ఐ ఏ.పీ. శ్రీనివాసులు, కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.బంగారు పతకాలు పొందిన విద్యార్థులు. విమల్, స్కందన్,మాధురి, లలిత, భావేష్‌ప్రమోద్, శ్రీజ.వెండి పతకాలు పొందిన విద్యార్థులు.హోమిత, కృతిక, అవంతికతన్‌వీర్, ఈషిత, హుస్సేన్

# జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు

## జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జనవరి 2,(పబ్లిక్ న్యూస్):**జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామ పరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్‌లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసుకునే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల లోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలిలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# రాయలసీమ నీటి హక్కుల కోసం చైతన్య గీతం

## .చిన్నారి స్వరంలో రాయలసీమ నీటి ఆకాంక్ష..-సాగునీటి ఉద్యమానికి చైతన్య స్వరం.

### రాయలసీమ నీటి హక్కులపై ఆడియో పాటను ఆవిష్కరణ చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి




**.నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):**రాయలసీమ సస్యశ్యామలం చేసే దిశగా ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి, పాలకులపై ఒత్తిడి పెంచే ఉద్దేశంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఒక చైతన్య గీతాన్ని ఆవిష్కరించింది. గత రెండేళ్లుగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వార్షికోత్సవాల్లో పాల్గొంటున్న ఏడు సంవత్సరాల బాలుడు "యువన్" ఈ ఆడియో పాటను విడుదల చేశారు.నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో గురువారం నాడు సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొజ్జా మాట్లాడుతూ.. ఈ పాట రాయలసీమ సమాజంలో మరింత చైతన్యాన్ని కలిగించి, సాగునీటి హక్కుల సాధన దిశగా ప్రజలకు ప్రేరణనిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కార్యక్రమాలను వివరించారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన చేపట్టి రాయలసీమలో సాగునీటి ఉద్యమానికి బలమైన పునాది వేసిందని వీరు తెలిపారు.ఈ ఉద్యమ స్ఫూర్తితో గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు పాలనా అనుమతులు సాధించడంతో పాటు, పులికనుమ ప్రాజెక్టు సత్వర నిర్మాణం చేయించడంలోనూ, శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండేలా కృష్ణా నది యాజమాన్య బోర్డు రూల్ కర్వ్ సాధించడంలో సమితి విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేసారు.రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టుల అనుమతుల కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలు నిర్వహించడం వలన ఈ ప్రాజెక్టులకు కేంద్రం నుండి అనుమతులు లభించాయని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టుల సత్వర పూర్తి కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్న సమితి, రాయలసీమకు 30 రోజుల్లో 120 టీఎంసీల నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ అసలు ఉద్దేశాన్ని దెబ్బతీసే ప్రభుత్వ చర్యలను అడ్డుకునే దిశగా సమితి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు.రాయలసీమలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా చట్టబద్ధంగా 22 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందన్న విషయాన్ని వీరు గుర్తు చేశారు. ప్రభుత్వం దృష్టి సారిస్తే ఒకటి, రెండు సంవత్సరాల్లోనే పూర్తిస్థాయిలో సాగునీరు అందించవచ్చని వీరు స్పష్టం చేశారు. కానీ పాలకులు ఈ నిర్మాణాలను నిర్లక్ష్యం చేస్తూ, "గోదావరిబనకచర్ల" పేరుతో లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని గత 70 ఏళ్లుగా కొనసాగుతున్న మోసాలనే కొనసాగిస్తున్నారని వీరు విమర్శించచారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి చిరుకూరి వెంకటేశ్వర నాయుడు, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు సౌదాగర్ కాశిం మియా, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, న్యాయవాది అసదుల్లా మియా, జానోజాగో మెహబూబ్ భాష, మహమ్మద్ పర్వీజ్, మనోజ్ కుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్ష్మయ్య, సిద్దం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి కేంద్రాలు,ఎరువుల దుకాణాలు తనిఖీ.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల మండలము యందలి విత్తన శుద్ధి కేంద్రాలు ఎరువుల దుకాణా లను మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా భవ్య సీడ్స్ లో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా HT కాటన్ టెస్ట్ లు నిర్వహించడం జరిగినది. ఈ టెస్ట్ లలో HT కాటన్ టెస్ట్ నెగిటివ్ గా నిర్ధారించటం జరిగినది. అలాగే విత్తన శుద్ధి కేంద్రాలు నిర్వహిస్తున్న రిజిస్టర్లు అన్ని తనిఖీ చేయడం జరిగినది. అదే విధంగా సుధీ రాఘవేంద్ర ఎరువుల దుకాణం లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, పలు పత్రాలు యూరియా నిల్వలు తనిఖీ చేయడం జరిగింది.జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ యూరియా MRP కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీస్కుంటామని, అదేవిధంగా వ్యవసాయ శాఖ వారు తెలిపినట్టు యూరియా నిల్వల బోర్డు రోజు అప్డేట్ చెయ్యాలని తెలియచేసారు. అదేవిధంగా ప్రత్తి విత్తన శుద్ధి కేంద్ర యజమానులు కేవలం ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే శుద్ధి చేయాలని లేని ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు విత్తన చట్టముకి లోబడి పని చేయాలని అలా కాకుండా ఎవరైనా విత్తన చట్టం ని అతిక్రమిస్తే విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# కల్లేడలో తల్లి తండ్రి చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాధలు

-అనాధ పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు విన్నపం






**రాయికల్ పట్టణం జనవరి 02( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రూరల్ కల్లేడ గ్రామానికి చెందిన జ్యోతి మృతిచెందడశీతో ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారు గ్రామస్తులు ఏకమై గ్రామపంచాయతీ ట్రాక్టర్ పై శవాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది పూర్చి పెట్టడం చాలా బాధాకరం-18 నెలల క్రితం తండ్రి గోపాల్ అనారోగ్యంతో మృతిచెందగా తల్లి జ్యోతి మరణించింది వీరికి ముగ్గురు సంతానం అంజలి 13 సంవత్సరాలు చిన్ని ఆరు సంవత్సరాలు మురళి ఐదు సంవత్సరాలు దిక్కులేని స్థితిలో మీగిలారు వీరిని చిన్నారులను ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్న పెద్దలు పిల్లలను దత్త తీసుకున్నా లేక సహాయం చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు

## వీరాపూర్ లో దొంగతనం ముడుతులాల బంగారు గొలుసు మాయం



**రాయికల్ పట్టణం జనవరి 02( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ లో దొంగలు తాళం వేసిన ఇంట్లోకి ప్రవేశించి బంగారాన్ని ఎత్తుకెళ్లారు బాదిత రాలు చెప్పిన ప్రకారం గ్రామానికి చెందిన కామోజీ శంకర్ భార్య గత నాలుగు రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లి నిన్న మధ్యాహ్నం తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉన్నాయి ఇంట్లో వున్నా బీరువాను పగలగొట్టి ముడు తులాల బంగారు గొలుసు దొంగలి శీచారు దొంగలు ఇళ్లకు తాళాలు ఉన్నది చూసి ఇలా దొంగతనాలు చేస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు కామోజీ శంకర్ భార్య గథ నాలుగు రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేరని చూసి ఇంటి తాళాలు పగలగొట్టి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు

## BRS పార్టీ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుగా గనవేని నందిని-మల్లేష్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక




**మల్లాపూర్ జనవరి 2 ( రిపబ్లిక్ న్యూస్)** మల్లాపూర్ మండల brs ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు గా రేగుంట గ్రామ ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఉపాధ్యక్షులుగా మద్దేలా నరసయ్య, పనాస వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా జగ్గుల గంగాధర్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో..రాఘవపేట్ సర్పంచ్ తోట శ్రీనివాస్ మరియు (మాజీ జెడ్పిటిసి) సభ్యులు డీలర్ మల్లన్న, కాడిపల్లి సరోజ ఆదిరెడ్డి (మాజీ ఎంపీపీ ), ఏనుగు రాంరెడ్డి (మాజీ ఎంపీటీసీ ) ఈరాదు మహేష్, ఏలేటి మహేష్ రెడ్డి, సిద్ద బాలరాజ్, షేక్ ముస్తాక్, దారిశెట్టి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెర్ల కొండాపూర్ గ్రామసభ లో సర్పంచ్ దేవుని రవి




**రాయికల్ పట్టణం జనవరి02( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్లకొండపూర్ గ్రామంలో గ్రామ సభ గ్రామ సర్పంచ్ దేవుని రవి అధ్యక్షతన జరిగింది ఈ సభలో మైతాపూర్ నుండి చెర్ల కొండాపూర్ రోడ్డు వేసే కంట్రాక్టర్ నుపని చేయకుండా ఆతని పై ప్రభుత్వ అధికారులకు కాంప్లెస్ట్ చేయవద్దు అని కంప్లైంట్ ఇచ్చినా వారు అని ఎవరు ఇచ్చింద్రు అని అభివృద్ధి చూసి ఓర్వలేక ఇలాంటి ఘాతుకాలకు పాల్పడడం మంచిది కాదని గ్రామం మనది గ్రామం కొరకు అందరశీ పాటుపడాలి మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి అని దేవుని రవి అన్నారు గ్రామంలో మురికి కాలువలను పారిశుద్ధ సిబ్బంది ప్రతిరోజూ తీస్తున్నారా తీస్తాలేరా అనే విషయాన్ని ఆ వాడ మెంబర్లకు లేక ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణకు లేక నాకు తెలిపాలని ఈ సందర్భంగా రవి అన్నారు బస్టాండ్ లో హైమస్ లైట్ కూడా బిగించామని గ్రామములో ఏ సమస్య ఉన్న మాకు తెలపాలని మహిళా మండలి సొంత భవనం కావాలని వారు కోరగా ఒక గుంట జాగ చూస్తామని ఈ సందర్భంగా రవి అన్నారు అలాగే ప్రభుత్వానికి తెలపకుండా మన సమస్యలు మనమే పరిస్కారించుకోవాలని గ్రామస్తులు తీర్మానించుకున్నారు ఎవరైనా ప్రభుత్వ అధికారులకు కాంప్లేట్ ఇచ్చే ముందు గ్రామ సర్పంచ్ పాలకవర్గాన్ని అడిగి కంప్లైంట్ ఇవ్వాలని గ్రామస్తులు తీర్మానించారు

# కొండగట్టుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

-తిరుమల తిరుపతి దేవస్థానం కొండగట్టులో నిర్మించనున్న వసతి గృహానికి శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

-అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్




**రాయికల్ పట్టణం జనవరి02( రిపబ్లిక్ న్యూస్)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికార పర్యటనలో 9 గంటలకు మాదాపూర్ ఇంటి నుండి తొమ్మిది 25 కు బేగంపేట్ ఏర్పోర్ట్ చేరుకొని 9:30కి బేగంపేట విమానాశ్రయం నుండి హెలికాప్టర్లో 10 20కి జేఎన్టీయూ ఎలిప్యాడ్కు చేరుకొని అక్కడి నుండి బయలుదేరి 10:30 కి ఆంజనేయస్వామి దేవస్థానానికి చేరుకొని స్వామివారి దర్శనం చేసుకుని 10:50 కి ఆలయం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిర్మించనున్న 35 కోట్ల 19 లక్షల తో నిర్మించనున్న 96 గదులకు శంకుస్థాపన చేసి అక్కడ జరిగే సభలో ప్రసంగించి11:40 నుండి 12:00 వరకు బృందావన్ హోటల్లో ప్రైవేట్ మీటింగ్లో పాల్గొని ఒంటిగంటకు జేఎన్టీయూ ఎలిఫయడ్ కు చేరుకొని ఒంటిగంట పది నిమిషాలకు మొదలై రెండు గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకొని రెండు గంటల 30 నిమిషాలకు మాదాపూర్ స్వగృహం కు చేరుకుంటాడు అని పిఏ బాలకృష్ణ తెలిపారు ఈ పర్యటన అధికారికంగా చేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ లేక పంపించారు తెలంగాణ ప్రభుత్వం కూడా పర్యటనను విజయవంతశీ చేయాలని,ప్రభుత్వ అధికారులకు ఈ పర్యటన కొరకై అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా భద్రత ట్రాఫిక్ నియంత్రణ సభాస్థలి ఏర్పాట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ అదేశలు జారీ చేశారు

## శివ సాయి టిఫిన్ సెంటర్లో బల్లి కలకలం...

### 8 మంది అస్వస్థత

**రాయికల్ పట్టణం జనవరి02( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా తాసిల్ చౌరస్తాలోని శివ సాయి టిఫిన్ సెంటర్లో చట్నీలో బల్లి పడటంతో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టిఫిన్ తిన్న ఇద్దరు చిన్నారులు ఒక గర్భిణీ తో సహా మొత్తం ఎనిమిది మంది వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. చికిత్స పొందుతున్న వారిలో అశ్విని. లక్ష్మి. మంగ. శిరీష. నక్క లావణ్య. హన్విక. చంద్రయ్య. తిరుపతి. రాజశేఖర్. ఇద్దరూ చిన్నారులు ఉన్నారు బాధితులను వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గతంలో అధికారులు ఈ సెంటర్ను సీజ్ చేసిన యజమాన్యం తీరు మారకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# బిల్లు కు నోచుకోని ఇందిరమ్మ ఇల్లు



**హత్నూర :02జనవరి26 (రిపబ్లిక్ న్యూస్ )**
బిల్లు కు నోచుకోని ఇందిరమ్మ ఇల్లు ఈ సంఘటన కొన్యాల గ్రాములో జరిగింది నెలలు నెలలు గడచినా ఫోటో దింపని హౌసింగ్ డిపార్ట్మెంట్ మండల అధికారి రమ్య మండలానికి వెళ్లిన అందుబాటులో లేని రమ్య మేడం ఆఫీస్ లో లేదని ఫోన్ చేస్తే లిఫ్ట్ కూడా చేయని రమ్య మేడం ఒకరోజుకు ఎన్ని ఫోన్లు చేసిన సమాధానం ఇవ్వడం లేదు ఎప్పుడైనా అనుకోకుండా ఫోన్ లిఫ్ట్ చేస్తే నేను బిజీగా వున్నా తర్వాత చెయ్యండి అని సమాధానం ఇస్తున్నారు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లపైన దృష్టి పెట్టండి అని ఉత్తర్వులు జరి చేస్తే నిమ్మకు నిరేతినటుగా వ్యవహరిస్తున్నారు స్వయంగా హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్ల కోసం టోల్ ఫ్రీ 8005995991 నెంబర్ తీసుకువచ్చారు కానీ ఎప్పుడు ఫోన్ చేసిన ఈ నెంబర్ కలవక పోవడం సిగ్గు చేటు అని బాధితులు వాపోయారు వెంట్టనే మా ఇండ్ల దగరకు వచ్చి ఫోటో తీస్కొని బిల్లు శంక్షన్ చేయాలనీ బాధితులు డిమాండ్ చేస్తున్నారు లేని పక్షంలో పై అధికారులకు పిర్యాదు చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు



## ఘనంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు జన్మదిన వేడుకలు



**ఆందోల్ ప్రతినిధి జనవరి 2( రిపబ్లిక్ న్యూస్)**జోగిపేట పట్టణంలో ఓ ప్రైవేటు ఆఫీస్ లో జన్మదిన వేడుకలు మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం గారి ఆధ్వర్యంలో జోగిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎంతో కష్టపడి పార్టీ కొరకు ఎంతో కృషి చేస్తున్న తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు వారిపై కృపను ప్రసాదించాలని ఇలాంటిజన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఆయననిన్న రాత్రి పూల మాలలు శాలువతోఘనంగా బర్తడే కేకును కట్ చేయించారు.చిట్యాల మధును మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ తుపాకుల సునీల్ కుమార్,గొల్ల శరత్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలువల రాజు,కోషికే రాజశేఖర్, గుర్రపు కృష్ణ,ఆకుల నందు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆయనకు బర్త్డే విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్యాల మధు మాట్లాడుతూ నాపై ప్రేమ నమ్మకం ఉంచి ఇశీతమంది నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశీర్వాదలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా మీరు చూపించిన అభిమానం ఎన్నటికీ మరువలేనిది.అని ఆయన అన్నారు.

# మైతపూర్ సమస్యలను స్వయంగా పరిశీలించిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ పాలక వర్గము




**రాయికల్ పట్టణం జనవరి 02( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ సమస్యలపై గ్రామంలోని వార్డులు, పలు సమస్యలు పరిష్కరించుడని కొరకు గ్రామ సర్పంచ్ తలారి నాగమణిరాజేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి తో కలిసి వార్డు సభ్యులు గ్రామంలో సందర్శించడం జరిగిందిగ్రామంలో ఉన్నటువంటి రెండు మంచి నీటి బావులలో పాటు, పాత స్కూల్ యందు ఉన్న మినిరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు నిత్యం 5 రూపాయలకి 20 లీటర్ల మంచి నీరు అందిచాలని, గ్రామంలోని స్మశాన వాటికను పరిశీలించి అక్కడ చుట్టూ ప్రహరీ గోడను మరియు కరెంట్ స్థంభం వేయించాలని, గ్రామంలోని వార్డులలో కనీసం 80 పైగా కరెంట్ స్థంబాలు కొత్తగా మంజూరు కొరకు అవసరమని, విద్యుత్ అధికారులకు సమస్యను వివరించమని అలాగే ఉత్తర వాడ రెడ్డి కల్యాణ మండపం వద్ద కుమ్మరి కుంట నుండి వచ్చే వరదను రోడ్డు మీదికి రాకుండా అక్కడ పెద్ద పైపులు వేయించి మురికి కాలువ నిర్మాణం చేసినట్లు అయితే ఆ దారి నుండి నుండి నడిచే వ్యవసాయదారులకు ఎంతో ప్రయోజనంకరంగ ఉంటుంది అని అన్నారుఇట్టి కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, వార్డు సభ్యులు అనుమల్ల రమ, కొల్ల ప్రమీల, నేమిల్ల లత, లింగంపెల్లి లక్ష్మణ్, బుస గంగ మల్లయ్య, బొమ్మేన బాబు, భూపెల్లి పరమేష్, నవీన్, శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు, అనుమల్ల సత్యనారాయణ, తలారి రాజేష్, నేమిల్ల స్వామి రెడ్డి, కొల్ల నారాయణ, కొల్ల వేణు, పురాణం భవాని, నేమిల్ల నారాయణ, సద్ది లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

**హైదరాబాద్,జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ది వైపు కాకుండా ఓటు బ్యాంక్కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు



పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్కోడ్లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం

కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

## ఇవిఎంలపై దుమారం వేళ కర్నాటక లో ఊహించని షాక్

### ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం -రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్

బెంగళూరు **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**

ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్కు అశనిపాతం లాంటి అనుభవంఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్ను తాజాగా




విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

### అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

### ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

మాస్కో **జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**



యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్త్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్త్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్త్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

## ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది

### అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

కాకినాడ,**జనవరి 2 (గుడివాడ మెయిల్):**

రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తిచారు. రేషన్కార్డుదారులు శాశ్వతంగా ఇతర



రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ పక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు. అందరూ డీలరు, గ్రామ,వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకో వాలని సూచించారు. గడువులోగా ఈ పక్రియ పూర్తి చేసుకోకపోతే కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని ప్రభుత్వం ఆదేశించింది. అయినా వీరంతా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతినెలా రూ.కోట్ల విలువైన బియ్యాన్ని అక్రమార్కులు భోంచేస్తున్నారు. అలాగే వరుసగా ఆరు నెలలు రేషన్ తీసుకోక పోయినా కార్డు రద్దుకు మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ప్రతినెలా 10 శాతం కార్డుదారులు సరకులు తీసుకోవడం లేదు. వీటిని ప్రభుత్వ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. దీంతోనిజమైన లబ్దిదారులు ఉంటే.. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకునేలా అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

## శబరిమల బంగారం చోరీ వ్యవహారం

### దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్

### మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం

తిరువనంతపురం,**జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్ఖైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది.

## యూట్యూబర్ అన్వేష్కు బిగుస్తున్న ఉచ్చు..

### వివరాల కోసం ఇన్స్టాగ్రామ్కు పోలీసుల లేఖ

**హైదరాబాద్,జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**

హిందూ దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడిన యూట్యూబర్ అన్వేష్పై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. విదేశాల్లో ఉంటున్న అన్వేష్ యూజర్ ఐడీ, ఇతర వివరాలు అందించాలని కోరుతూ ఇన్స్టాగ్రామ్ యాజమాన్యానికి సైబర్ క్రైమ్ పోలీసులు లేఖ రాశారు. ప్రస్తుతం ఆ సంస్థ నుంచి వచ్చే సమాధానం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.ఇటీవల నటుడు శివాజీ హీరోయిన్ల వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ అన్వేష్ ఒక వీడియో చేశారు. అందులో హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదిపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర




దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై సినీనటి కరాటే కల్యాణి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు అన్వేష్పై బీఎన్ఎస్ సెక్షన్లు 352, 79, 299తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 67 కింద కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా పలు హిందూ సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అన్వేష్పై వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే భారత్కు రప్పించి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇన్స్టాగ్రామ్ నుంచి వివరాలు అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

## యూరియల కొరతపై ప్లకార్డులతో బిఆర్ఎస్ ప్రదర్శన

### ప్లకార్డుల ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్,జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. యూరియా కొరతకు



నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని ఎమ్మెల్యే హరీశ్రావు స్పష్టం చేశారు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది.

## అదుపు తప్పి బోల్తాపడ్డ బోటు

### కోనసీమ కలెక్టర్కు తృటిలో తప్పిన ప్రమాదం

అమలాపురం,,**జనవరి 2, ( రిపబ్లిక్ న్యూస్)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్కు తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం ఆత్రేయపురం మండలం పులిదిండి వద్ద డ్రాగన్ పడవ పోటీల ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కింగ్ బోట్పై ఆయన వెళ్తుండగా.. అది అదుపుతప్పి బోల్తా పడింది. ఈ



ఘటనలో జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ నీటిలో పడిపోయారు. లైఫ్ జాకెట్ వేసుకోవడంతో ఈ ప్రమాదం నుంచి ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం.. కలెక్టర్ మహేశ్ కుమార్ను మరో బోట్లో మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. ఆ తర్వాత యథావిధిగా అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా టోర్నీ నుంచి షహీన్ షా అఫ్రిది అవుట్

దాదాపు నెల రోజుల్లో ఫిబ్రవరి 7న 2026 టీ20 వరల్డ్ కప్ స్టార్ట్ అవుతుంది. అన్ని దేశాలు వెల్ బ్యాలెన్స్‌డ్ టీమ్‌ని బరిలో దించేందుకు అన్ని కాంబినేషన్స్ టెస్ట్ చేస్తున్నాయి. ఈ సమయంలో పాకిస్తాన్‌కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఫాస్ట్ బౌలర్ షహీన్ షా అఫ్రిది మోకాలికి మళ్లీ గాయమైంది. అతను 2026 %ు%20 ప్రపంచ కప్‌లో ఆడటం కష్టంగా మారింది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి షహీన్ షా అఫ్రిది పాకిస్తాన్‌కి తిరిగి వచ్చేశాడు.బ్రిస్బేన్ హీట్ తరఫున ఆడుతున్న అఫ్రిదికి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయం అయింది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు గాయపడ్డాడు. 25 ఏళ్ల షహీన్ మోకాలిలో మృదులాస్థి దెబ్బతిన్నట్లు బ్రిస్బేన్ హీట్ మేనేజ్‌మెంట్ తర్వాత కన్‌ఫర్మ్ చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు , క్రికెట్ ఆస్ట్రేలియా, బ్రిస్బేన్ హీట్ మధ్య సంప్రదింపుల తర్వాత, ట్రీట్‌మెంట్, రీహ్యాబిలేషన్ కోసం షహీన్ పాకిస్తాన్‌కు తిరిగి రావాలని నిరయించారు. ఒక ప్రకటనలో, బ్రిస్బేన్ హీట్ మేనేజ్‌మెంట్, ఫ్యాన్స్ సపోర్ట్‌కి షహీన్ కృతజ్ఞతలు తెలిపాడు. అనుకోకుండా గాయపడ్డానని, రీహ్యాబిలేషన్ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తిరిగి పిలిచిందని తెలిపాడు. వీలైనంత త్వరగా తిరిగి గేమ్‌లోకి రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.షహీన్ మోకాలు సమస్యలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్‌తో జరిగిన 2022 %ు%20 ప్రపంచ కప్ ఫైనల్ సమయంలో కూడా ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మోకాలికి గాయమైంది. ఆ గాయానికి సర్జరీ చేయాల్సి వచ్చింది. అతను కోలుకోవడానికి చాలా సమయం తీసుకున్నాడు. బౌలింగ్ స్పీడ్ కూడా తగ్గింది, పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందడానికి అతనికి చాలా సమయం పట్టింది. తన బెస్ట్ ఫామ్‌కు తిరిగి రావడానికి కష్టపడి పనిచేసిన షహీన్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది.షహీన్ లాహోర్‌లోని హై-పెరాఫ్మేన్స్ సెంటర్‌లో అస్సెస్‌మెంట్, రీహ్యాబిలేషన్‌లో ఉంటాడు. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న తమ ప్రపంచ కప్ మొదటి మ్యాచ్ ఆడుతుంది. అంటే ఈ ఫాస్ట్ బౌలర్ కోలుకోవడానికి దాదాపు ఒక నెల సమయం ఉంది. వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ గట్టి పోటీ ఇవ్వాలంటే షహీన్ కీలకం. పవర్ ప్లేలో కీలక వికెట్లు పడగొట్టగలడు, డెత్ ఓవర్స్‌లో రన్స్ కంట్రోల్ చేయగలడు. అయితే ఈ టోర్నమెంట్ ఆడుతాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు.



# అర్జున్ అచ్చం తండ్రిలాగే చేస్తాడు



## యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అదుతేమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. “అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి” అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు.అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. “అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం” అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు.అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. “అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు” అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో ‘టెండూల్కర్’ శకాన్ని పునరావృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

# 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్న కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు.ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50ం రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.

# దూకుడును పక్కనబెట్టి అసలు సిసలు టెస్ట్ క్రికెట్ ఆడాలి

## ఆస్ట్రేలియా బ్యాటర్లకు రాబిన్ ఊతప్ప కీలక సలహా



ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆఖరి టెస్ట్‌కు ముందు ఆస్ట్రేలియా బ్యాటర్లకు టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక సలహా ఇచ్చాడు. దూకుడును పక్కనబెట్టి అసలు సిసలు టెస్ట్ క్రికెట్ ఆడాలని సూచించాడు. భారత టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాటర్లు అయిన చతేశ్వర్ పుజారా, అజింక్యా రహానేలా బ్యాటింగ్‌ను అనుకరించాలని సలహా ఇచ్చాడు. ఈ ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇప్పటికే 3-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో ఆసీస్ గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలైంది. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై దూకుడుగా ఆడబోయి రెండు ఇన్నింగ్స్‌ల్లో 152, 132 పరుగులకు ఆలౌటై మూల్యం చెల్లించుకుంది. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ సిడ్నీ వేదికగా జనవరి 4 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఊతప్ప.. అజింక్యా రహానే, పుజారాలా ఓపికగా.. జిడ్డుగా బ్యాటింగ్ చేయాలని సూచించాడు. ఆస్ట్రేలియా గడ్డపై 2018-19, 2020-21 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలను భారత్ గెలవడంలో ఈ ఇద్దరే కీలక పాత్ర పోషించారని గుర్తు చేశాడు.'ఇది ఒక ద్వంద స్థితి. మెల్‌బోర్న్ పిచ్ ఆడటానికి అసాధ్యమైన వికెట్ కాదు. గతంలో కూడా ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు సహకరించే పిచ్‌లను తయారు చేశారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న విధానం వల్లే ఇలా జరుగుతుందని నేను భావిస్తున్నా. ఈ పిచ్‌లు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని నాకు అనిపిస్తుంది. కానీ మీ దగ్గర సరైన టెక్నిక్, సరైన ఆలోచనా విధనం, పోరాడే పట్టుదల ఉంటే.. ఈ తరహా వికెట్లపై కూడా రాణించగలరు. అయితే ఈ వికెట్‌పై భారీ స్కోర్లు చేయలేరు. 300 ప్లస్ పరుగులు రాబట్టడం అసాధ్యం. కానీ ఈ పిచ్‌పై 250 పరుగులు చేయవచ్చు. అలా జరగాలంటే కాస్త ఓపికగా ఆడాలి. క్రీజులో ఎక్కువసేపు నిలబడాలి. పుజారా, అంజింక్యా రహానే ఆడినట్లుగా జిడ్డుగా బ్యాటింగ్ చేయాలి. అప్పుడు కచ్చితంగా పరుగులు చేయగలరు. ప్రస్తుతం మనం టెస్ట్ క్రికెట్ ఆడుతున్న తీరు పూర్తిగా మారిపోయింది కాబట్టి సందేహంతోనే ఈ విషయాలను చెబుతున్నా. యాషెస్ సిరీస్‌లో టెస్ట్ మ్యాచ్‌లు రెండు రోజుల్లోనే ముగిసిపోవడం నాకు నచ్చడం లేదు. వినోదం కోసం టెస్ట్ క్రికెట్‌ను నాశనం చేస్తున్నామా అనే బాధ కలుగుతోంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో జో రూట్ కూడా తడబడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో దూకుడుగా ఆడాలా లేక తన సహజ శైలిలో ఆడాలా అనే క్లారిటీ అతనికి లేదు. అది చాలా దురదృష్టకరం. వారి పరిస్థితిని చూస్తుంటే నాకు బాధగా ఉంది.'అని బజ్‌బాల్ శైలిని రాబిన్ ఊతప్ప

## టీమిండియా స్టార్ ప్లేయర్‌కు గాయం.. విరిగిన పక్కటెముక!



ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా యువ బ్యాటర్ సాయి సుదర్శన్ తీవ్రంగా గాయపడ్డాడు. విజయ్ హజారే ట్రోఫీలో తమిళనాడు తరఫున బరిలోకి దిగిన అతడు మధ్యప్రదేశ్‌తో మ్యాచులో రన్ తీస్తూ కిందపడ్డాడు. దీంతో అతడి పక్కటెముక విరిగినట్లు తెలుస్తోంది. ఈ గాయంతో సుదర్శన్ సుమారు ఆరు వారాలపాటు ఆటకు దూరంగా ఉండాల్సి వస్తుందని సమాచారం. దీంతో విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన మ్యాచ్‌లకు అతడు దూరమయ్యే అవకాశముంది.తమిళనాడు తరఫున ఆడుతున్న సుదర్శన్‌కు కుడి వైపు పక్కటెముక ముందు భాగంలో స్వల్ప ఫ్యాక్చర్ ఏర్పడినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఇటీవల దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సుదర్శన్‌కు ఇది ఎదురుదెబ్బగా మారింది. సుదర్శన్ ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రికవరీ అవుతున్నాడు.

# కొత్త జెర్సీలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ స్వాగ్

ముంబై ఇండియన్స్ అంటేనే ఒక బ్రాండ్. ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. వచ్చే వారం (జనవరి 9) నుంచి ప్రారంభం కానున్న డబ్ల్యూపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ తమ సరికొత్త జెర్సీని విడుదల చేసింది. ఈసారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల శక్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌ను రూపొందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఈ కొత్త డ్రెస్‌లో మైదానంలోకి అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు వికెట్ పల్స్ అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను నిలబెట్టుకుంది. జట్టులో అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ నాట్ సీవర్-బ్రంట్ (రూ.3.50 కోట్లు) నిలవగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ (రూ.3 కోట్లు) రెండో స్థానంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ.2.50 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. వీరితో పాటు సౌతాఫ్రికా స్పీడ్ గన్ షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్ వంటి కీలక ఆటగాళ్లతో ముంబై టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ అత్యంత విజయవంతమైన జట్టు. 2023లో జరిగిన మొదటి ఎడిషన్‌లోనే ఛాంపియన్‌గా నిలిచిన ముంబై, గత ఏడాది (2025) జరిగిన మూడో ఎడిషన్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది.



# టైగర్ ష్రాఫ్‌తో
## జతకట్టనున్న కృతిశెట్టి



అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.






# మనశంకరవరప్రసాద్ ట్రైలర్ 4న విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# సంయుక్త మీనన్ ..ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.





# ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# శంబాల దూకుడు తగ్గలేదు..!



ఆది సాయి కుమార్ హీరోగా యుగంధర్ ముని డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా శంబాల. ఈ సినిమాపై మొదటి నుంచి ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ఏర్పడింది. సినిమా టీజర్, ట్రైలర్ ఇంప్రెస్ చేయడంతో పాటు డిసెంబర్ 25 క్రిస్మస్ కి రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. కొన్నాళ్లుగా ఆది సాయి కుమార్ సినిమాలు ఆడియన్స్ ని అలరించలేకపోతున్నాయి. ఈ క్రమంలో శంబాల సినిమా ఆడియన్స్ ని ఎంగేజ్ చేయడమే కాదు మంచి కలెక్షన్స్ తో దూసుకెళ్తుంది. బుక్ మై షోలో శంబాల సినిమాకు.. ఐతే శంబాల సినిమా రిలీజై వారం అవుతుంది. కొత్తగా న్యూ ఇయర్ కి కొత్త సినిమాలు రిలీజ్ అయ్యాయి. అందులో సైక్ సిద్ధార్థ్, వనవీర ఉన్నాయి. ఐతే ఈ రెండు సినిమాలకు అంత గొప్ప టాక్ రాలేదు. అంతేకాదు వారం ముందు రిలీజైన శంబాలకి న్యూ ఇయర్ రోజు మంచి ఫుట్ ఫాల్స్ పడ్డాయి. బుక్ మై షోలో శంబాల సినిమాకు న్యూ ఇయర్ రోజు 45 వేల టికెట్స్ బుకింగ్ అయ్యాయి. ఆ తర్వాత రోషన్ మేక ఛాంపియన్ సినిమా 18 వేల టికెట్స్ బుకింగ్ తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఐతే ఎప్పుడో డిసెంబర్ రెండో వారం రిలీజైన అఖండ 2 సినిమాకు ఇంకా బుక్ మైక్ షో బుకింగ్స్ బాగున్నాయి. అఖండ 2 సినిమాకు న్యూ ఇయర్ రోజు 16 వేల దాకా టికెట్స్ బుక్ అయ్యాయి. అఖండ 2 సినిమా డిసెంబర్ 12న రిలీజైంది. సినిమా రిలీజై 18 రోజులు అవుతున్నా 3 వారాల తర్వాత కూడా సినిమాకు మంచి బుకింగ్స్ జరుగుతున్నాయి. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్.. న్యూ ఇయర్ బాక్సాఫీస్ రేసులో వారం ముందు రిలీజైన శంబాల దూకుడు చూపిస్తుంది. ఈ సినిమా సక్సెస్ తో ఆది సాయి కుమార్ సూపర్ హ్యాపీగా ఉన్నాడు. శంబాల సినిమా విషయంలో ఆది మొదటి నుంచి చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఆ నమ్మకమే నిజం చేస్తూ ప్రేక్షకుల నుంచి ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. ఆది హిట్ తో సాయి కుమార్ కూడా మంచి జోష్ లో ఉన్నారు. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్ ఎప్పుడు తమ ఆమోదాన్ని తెలుపుతారు. ఆది సాయి కుమార్ శంబాల సినిమా సైన్స్ తో పాటు ఫిక్షనల్ కూడా యాడ్ అవడంతో సినిమాపై హ్యూజ్ బజ్ ఏర్పడింది. ఐతే సినిమా కూడా అదే రేంజ్ లో ఉండటంతో ఎక్స్ పెక్టేషన్స్ రీచ్ అయ్యింది. న్యూ ఇయర్ కి రిలీజైన సినిమాల పైన కూడా శంబాల డామినేషన్ చూపిస్తుంది. చూస్తుంటే ఈ వారం కూడా శంబాల సినిమా బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటేలా ఉంది. ఆది సాయి కుమార్ ఈ సక్సెస్ తో కెరీర్ లో ఎనర్జీ నింపుకునే ఛాన్స్ ఉంటుంది. శంబాల తర్వాత నెక్ట్స్ కూడా ఆయన నుంచి ఇలాంటి సినిమాలే ఆశిస్తున్నారు



# మనం చీరలు కడతాం...
## లండన్‌లో షార్ట్స్ వేస్తారు: దుస్తులపై నటి రోహిణి

"మన దేశంలో చీరలు కట్టుకోవడం, లండన్‌లో షార్ట్స్, స్కర్ట్స్ వేసుకోవడం ఆయా ప్రాంతాల అలవాట్లని ప్రముఖ సినీ నటి రోహిణి అన్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని చెప్పారు. పిల్లలు డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు పోలీసులు, అధికారులు కృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. పిల్లలను మంచి దారిలో నడిపించాలని సూచించారు. స్నేహితుల కోసం లేదా ఇతర కారణాల వల్ల చెడు అలవాట్లు చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలన్నారు. పిల్లల్లో మార్పులు కనిపిస్తే, వారితో మాట్లాడి అన్ని విషయాలు వివరించాలని సూచించారు.ఇక్కడ చీరలు కట్టుకోవడం మన అలవాటు అని, విదేశాల్లో స్కర్ట్స్ వేసుకుంటారని, ఎవరి అలవాట్లు వారికి ఉంటాయని రోహిణి తెలిపారు. మన అలవాట్లను మనం పిల్లలకు నేర్పించాలని, ఇదే విషయాన్ని తన కుమారుడికి చెబుతుంటానని ఆమె వెల్లడించారు. చెడు అలవాట్ల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. క్లిష్ట సమయంలో మనం ఇచ్చే సలహాలు వారికి ఉపయోగపడతాయని అన్నారు.పిల్లలు విన్నా వినకపోయినా, మనం చెప్పాల్సింది చెప్పాలని సూచించారు. రాబోయే తరాలు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూతుళ్లకు, కుమారులకు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పాలన్నారు. అలాగే, కుటుంబంలో అందరూ కలిసి పనిచేయాలని తల్లి కూతురికి, కొడుకుకు చెప్పాలని సూచించారు. ప్రతి మహిళ చదువుకోవడం ముఖ్యమని, సమాజాన్ని సరిదిద్దే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని ఆమె అన్నారు.మహిళలు పుట్టుకతోనే శ్రామికులని రోహిణి వ్యాఖ్యానించారు. వంట ఎవరైనా చేయగలరని, కాబట్టి అబ్బాయిలకు కూడా అన్ని పనులు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అందరూ చదువుకోవాలని, సమానత్వంతో కూడిన సమాజం రావాలని ఆమె ఆకాంక్షించారు.

# విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ




టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాలో ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, సచిన్ ఖేడ్కర్, మురళీ మోహన్, కేకే మేనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలాహి మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు.